



# నేడు బలరామ అవతారం

-నిజరూప(శ్రీరామ) అవతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 30, డిసెంబర్ 2022 16 పేజీలు




# మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి సీపీఎంకే ఉంది

మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి సీపీఎంకే ఉందని కేరళ సీఎం పినరయి విజయన్ అన్నారు. బీజేపీని గద్దె దించడానికి అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతుండడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ముదిగొండ భూ పోరాటం మరువలేదని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

ఖమ్మం ప్రభాతవార్త

- ఖమ్మం జిల్లా ముదిగొండ భూ పోరాటం మరువలేనిది
- రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతుండడం దురదృష్టకరం
- బీజేపీని గద్దె దించడానికి అందరూ కలిసి రావాలి
- కేరళ సీఎం పినరయ్ విజయన్


2 లో...





2లో...


## కుట్ర రాజకీయాలు నా ముందు చెల్లవు

- పెద్దలు పార్టీ మారేకా నేను చివరిలో మారా
- ప్రజల అభివృద్ధి కోసం కేసీఆర్ పార్టీలో చేరా
- దేశం ఎమ్మెల్యేగా ఉండగా పెళ్లికి పిలవ లేదు.. టీ కూడా ఇవ్వద్దన్నారు
- దళిత ఎమ్మెల్యేనైన నన్ను చిన్న చూపిస్తున్నారు
- సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని దొంగ రాజకీయాలు చేస్తున్నారు
- సత్తుపల్లిలో రాజకీయ దుమారం రేపిన ఎమ్మెల్యే సండ్ర వ్యాఖ్యలు




16లో...


## రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐటిడిఏ పీవోలు

రాష్ట్రంలోని కొండరెడ్లు, చెంచులు, కొలం ఆదివాసీ తెగ గిరిజన కుటుంబాలకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రష గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక నిధులతో వారి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుని, వారిని అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్ళడానికి ప్రత్యేకంగా అధికారులు కృషి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, కమిషనర్ క్రిష్టియనా జడ్‌ఛాంగ్తూ అన్నారు. గురువారం హైద్రాబాద్‌లోని బొల్లారంలో శీతాకాలం విడిదికి వచ్చిన రాష్ట్రషపత్రి ముర్మును, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్, తెలంగాణ రాష్ట్రష గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతిరాథోడ్‌తో మూడు ఐటిడిఏల ప్రాజెక్టు అధికారులు, స్పెషల్ సెక్రటరి, అడిషనల్ డైరెక్టర్, మూడు ఐటిడిఏల పీవోలు మర్యాదపూర్వంగా కలిశారు.

## కళ్లుంటే చూడండి

- ఎర్రజెండాల బలానికి ఈ సభే సజీవ సాక్ష్యం
- సీపీఎం ఎవరి పక్షాన ఉంటే వారిదే విజయం
- : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం ప్రభాతవార్త

కమ్యూనిస్టుల పనైపోయిందనే విమర్శకులకు ఖమ్మంలో జరుగుతున్న నేటి బహిరంగ సభ నోళ్లకు తాళం వేసిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సీపీఎంతో పొత్తుపెట్టుకున్న వారిదే విజయం అన్నారు. బీజేపీ ని సమూలంగా నిర్మూలించేందుకు సీపీఎం ముందు వరుసలో నిలుస్తుందని తెలిపారు. బిజేపీ మతోన్మాద పార్టీ అని ముస్లీంలు మైనార్టీలపై బిజేపీ శక్తులు చేస్తున్న ఆగడాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయని అటువంటి బీజేపీ పార్టీని అణచివేసేందుకు సీపీఎం ముందు ఉంటుందని అన్నారు. బండి సంజయ్ ఒక మతోన్మాద రాజకీయ నాయకుడు అని అటువంటి వారికి రాష్ట్రంలో స్థానంలో లేదని విమర్శించారు. కేసీఆర్‌తో కలిసి మునుగోడు ఎన్నికలలో ప్రచారం చేశామని ఈ విషయం ప్రజలందరికీ తెలుసని ఇది కేవలం మతోన్మాద శక్తులైన బీజేపీని అడ్డుకునేందుకే


2లో...

# మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి సీపీఎంకే ఉంది

(మొదటి పేజీ తరువాయి..)

మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి సీపీఎంకే ఉందని కేరళ సీఎం పినరయి విజయన్ అన్నారు. బీజేపీని గద్దె దించడానికి అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతుండడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ముదిగొండ భూ పోరాటం మరువలేదని తెలిపారు. మతోన్మాద శక్తులు దేశంలో నానాటికీ పెట్రేగిపోతున్నాయని బిజేపీ ఆర్ఎస్ఎస్ సంఘ్‌రివార్ వంటి మత విద్వేశ శక్తులకు అడ్డుకట్ట వేయాల్సి న అవశ్యకత ఏర్పడిందని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రా ష్ట్ర మూడవ మహాసభలు ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం రాత్రి జి. నాగయ్ య అధ్యక్షతన జరిగాయి. ఈ బహిరంగ సభకు కేరళ సీఎం పినరయ్ విజయన్ హాజరై ప్రసంగించారు. బిజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదల బతుకులు బుగ్గి పాలయ్యాయని, రైతులకు గిట్టుబాటు ధర లేదని దీని ఫలితంగా ఇటీవల కాలంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పోరాటాలకు నిలయమని సీపీఎం పార్టీ సాధిస్తున్న ప్రజా ఉద్యమాలు పాలకులకు కనువిప్పు కలిగేలా ఉన్నాయని అన్నారు. బిజేపీకి కాంగ్రెస్ రిక్రూట్మెంట్ ఏజెంట్‌గా పనిచేస్తుందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ వంటి మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి సీపీఎంకు మాత్రమే ఉందని అన్నారు. సీపీఎం బలంగ ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని అన్నారు. 2024లో ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికల్లో బిజేపీని ఇంటికి పంపే బృహత్ కార్యక్రమాన్ని సీపీఎం తీసుకుంటుందని అన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర పోరాట ఉత్స వాలు జరుపుకుంటున్నాం. నూతన భారత నిర్మాణానికి మనం ఆలోచన చేయాల్సి న అవసరం ఉందని అన్నారు. మనకు నవభారతం కావాలో..మతపరమైన ఉద్రేకాలు రెచ్చగొట్టే ప్రభుత్వాలు కావాలో ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. మహాత్మ గాంధీపై బుల్లెట్లు కురిపించిన వారు మేమె వారికీ వారసులమని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్ వం మన విధానం దానికనుగుణంగా మనం ప్రజలను ఐక్యం చేయాలని అన్నారు. విభిన్న భాషలకు సంస్కృతులకు నిలయంగా దేశం ఉందని మనమందరం ఒకటిగా ఉండాలని అన్నారు. జాతీయవాదులు ఎవరో జాతి వ్యతిరేకులు ఎవరో ప్రజలు గమనించాలని సూచించారు. అధికారంలో ఉన్న బిజేపీ విచ్ఛిన్నతర ధోరణలకు పాల్పడుతున్నది. కేంద్ర ప్రభుత్వం హిందీని బలవంతంగా రుద్దడం సరైందని కాదని కేరళ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీయేతర రాష్ట్రాలపై గవర్నర్‌ల రూపంలో రాజకీయ ఏజెంట్‌లుగా మార్చుకుంటుంది. ఒక్క కేరళలోనే కాదు, దేశంలోనూ బీజేపీయేతర రా ష్ట్రాలలో కూడా సమైక్య విధానాన్ని దెబ్బతీస్తూ గవర్నర్‌ల వ్యవస్థను బలవంతంగా రుద్దడం సరైందని కాదని ఆవేదన వెల్లబుచ్చారు. 50శాతం మంది ఇప్పటికే దేశంలో వ్యవసాయ రంగంపై ప్రజలు ఆధారపడి ఉంటున్నారని అటువంటి వ వ్యవసాయ రంగాన్ని మోడి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టివేసిందని మండిపడ్డారు. కేరళ ప్రభుత్వం దేశానికి ఒక ఆదర్శంగా నిలిచిందని అక్షరాస్యత, ఉద్యోగాల కల్పన ఇలా అన్ని రంగాల్లోనూ ముందు ఉందని అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మతోన్మాదం పెరిగిపోయిందని రైతులకు జీవన ఉపాధి లేకుండా పోయిందని రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అందుకు అన్ని శక్తులు అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ బహిరంగ సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదరి శ బి. వెంకట్, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వర్‌రావు, చంద్రం, సీతారాములు, ఎస్. వీరయ్య, జూలకంటి










రంగారెడ్డి, భారతి తదితరులు పాల్గొన్నారు.




# కళ్లుంటే చూడండి

(మొదటి పేజీ తరువాయి..)

చేశామని స్పష్టం చేశారు. బిజేపీ మినహా ఏ పార్టీ ముందుకు వచ్చిన వాటితో కలిసి పనిచేయాడానికి రాజకీయంగా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల పరిస్థితుల దృశ్య ఏ పార్టీతో కలిసి పని చేయాలో సీపీఎం పార్టీ నిర్ణయిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరడం అతన్ని అడ్డుపెట్టుకుని బిజేపీ తెలంగాణ వ్యాప్తంగా తన అడుగులు వేయడానికి తప్పుడు మార్గంలో ఎన్నికలు తెప్పించిందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు ముందుగానే పసిగట్టి బీజేపీకి తగిన బుద్ధి చెప్పామన్నారు. సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర మహాసభలు విజయవంతంగా ముగిశాయని అన్నారు. లక్షలాదిగా ప్రజలు ఈ బహిరంగ సభకు తరలివచ్చారని అన్నారు. సీపీఎం తలపెట్టిన ఈ బహిరంగ సభ విజయవంతం కావడానికి ఆపార్టీలో నూతన ఉత్సా హం వెలివేసిందన్నారు. తొలుత పెలియన్ గ్రౌండ్ నుంచి వైరా రోడ్డు మీదుగా వేలాది మంది రెడ్‌షర్ట్ వాలంటీర్లు, మహిళలు, కళాకారులు భారీగా కవాత్ నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.స సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, పోతినేని సుదర శన్, చంద్రం, సీతారాములు, పొన్నం వెంకటేశ్వర్లు, ఎస్ వీరయ య, జాన్‌వెస్లీ, నున్నా నాగేశ్వర్‌రావు, వై. విక్రమ్, రంగారెడ్డి, కనకయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.




# కుట్ర రాజకీయాలు నా ముందు చెల్లవు

**సత్తుపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

రాజ్యాంగం కల్పించిన దళిత నియోజకవర్గం నుంచి గెలుపొంది నిశ్వార్ధంగా ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తున్న దళితుడినైన తనను కొందరు చిన్న చూపు చూస్తూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారని అలాంటి చిల్లర రాజకీయాలు నా ముందు చెల్లవని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఘాటిగా చెప్పారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 100 మంది పేదలు కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకొని వచ్చిన వారికి రూ. 66 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పధవులు అనుభవించిన పెద్దలు వారి స్వార్థ రాజకీయాల కోసం తాను దళిత ఎమ్మెల్యేని కావడం వల్ల వారు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అలాంటి కుట్ర పూరితమైనటువంటి ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సత్తుపల్లి నియోకవర్గంలో అధికార పార్టీలోని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు వారి అనుచరులు గ్రూఫ్ రాజకీయాలు కొనసాగించడం ఆ పార్టీలోని కింది స్థాయి వర్గాలలోమింగుడు పడకుండా వస్తుంది. ఈ రోజు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమావేశంలో ఘాటైన వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైంది. తాను సత్తుపల్లి నియోజకవర్గంలో రఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిచి ప్రజల అభివృద్ధి కోసం ఎడ తెరపిలేకుండా పని చేస్తున్నానని, స్వార్థ రాజకీయాలకు తీవీయకుండా నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తున్నాని, అయినప్పటికీ నేను దళితుడినని గతంలో పెళ్లిళ్లకు పిలవకుండా, కనీసం టీ కూడా ఇవ్వకుండా అవమానించారని ఎమ్మెల్యే సండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అభివృద్ధి పనులు చేసిన పెద్దలు స్వర్గీయ వెంగళరావు మరియు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాడు చేసిన అభివృద్ధి పనులు స్వాగతించి నేడు తమ వంతు ప్రజల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చేతులు కలిపి సత్తుపల్లి అభివృద్ధి కోసం రూ. 60 కోట్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముభాకర్, సీఎం సహాయ నిది కింద రూ. 70 కోట్లు నిధులు తీసుకొచ్చానని, ఏనాడు ఎవరినీ వ్యక్తి గతంగా తాను విమర్శించలేదని, ఏ సామాజిక వర్గాలకు చెందిన వారిని కూడా కించ పరచకుండా అందరికీ సమాన గౌరవం ఇస్తూ వస్తున్నాని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర గుర్తు చేశారు. నేను దళిత ఎమ్మెల్యేగా తెలుగు దేశం పార్టీలో కొనసాగినప్పుడు ఒక విధమైన విమర్శలకు, బీఆర్ఎస్ పార్టీలోకి మారినప్పటికీ మరో విధంగా నన్ను ఒత్తిడి చేస్తూ అగ్రజ పెద్దలు నా పై పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఎస్సీ నియోజకవర్గంలో రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకే ప్రాధాన్యం ఉంటుందని, అగ్ర నాయకులకు అవకాశం ఉండదని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు. ప్రతి రోజు వారు ఏదో ఒక వీధికో ఊరికో వెళ్లి ఫోటోలతో, ముసుగు రాజకీయాలు చేస్తున్నారని బహిరంగంగానే బయటకు వచ్చి ప్రచారం చేస్తే బావుంటుందని అధికార పార్టీలోని అగ్రజ పెద్దలకు హితవు పలికారు. తాను తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా ఉంటూ పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేసి నిస్వార్థ రాజకీయాలతో ప్రజల మధ్యనే ఉంటూ తెలుగు దేశం పార్టీ పోలీస్ కేసులు కూడా తనపై నమోదయ్యాయని అన్నారు. స్వార్థ రాజకీయాలకు తావు లేకుండా దళిత ఎమ్మెల్యేనై ఉన్న తాను మూడు సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల కోసం రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగాతీర్చి దిద్దుదామని ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో కొనసాగుతున్నందున ఆయన పార్టీలో ప్రజల అభివృద్ధి కోసం నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి పని చేస్తున్నానని , అగ్రజ పెద్దలు మరియు పధవులు అనుభవించినటువంటి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పార్టీలో చేరిన తరువాత తాను చివరిలో అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పార్టీలో చేరానని ఈ సందర్బంగా ఎమ్మెల్యే సండ్ర పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన ఈ వ్యాఖ్యలు సత్తుపల్లి నియోజకవర్గంలో రాజకీయ దుమారం రేపినట్లయింది. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, జెడ్పీటీసీ కె. రామారావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అ ధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.రఫి, అంకం రాజు, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సి లర్‌లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబీ, గ్రాండ్ మౌలాలీ, అద్దంకి అనీల్, రఘు, నియోజకవర్గంలోని అధికారులు, అనధికారులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## జైళ్లో ఖైదీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

**- తెలంగాణ జైళ్లు పరివర్తనా నిలయాలు**

**- ఉమ్మడి వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి గుర్రం విజయ్ డేనీ**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

తెలంగాణ జైళ్ల పరివర్తనా నిలయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి గుర్రం విజయ్ డేనీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సబ్ జైలును ఆయన సందర్శించి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖైదీల సంక్షేమానికి భద్రత విషయంలో తెలంగాణ జైళ్లు దేశానికే ఆదర్శమని, వృత్తిపట్ల అంకితభావంతో జైలు సిబ్బంది అహర్నిశలు కష్టపడాలని సూచించారు. ప్రతి నెలకొకసారి జైళ్లలో ఉన్న ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం జైళ్లలో ఖైదీలకు కల్పించిన సదుపాయాలను పరిశీలించి ఖైదీ మానసికోల్లాసానికి, శరీర ధారుఢ్యం కోసం ఆటలు, ధ్యానం లాంటి కార్యక్ర మాలతో పాటు విజ్ఞానాన్ని అందచేసే గ్రంధాలయాన్ని కూడా పరిశీలించారు. అదేవిధంగా సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఆయనకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్, సిటిజన్ ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ శంతన్ రామరాజు, జైలు సిబ్బంది భిక్షపతి, రవీందర్, నారాయణ, ఇష్తికార్ అహ్మద్, వెంకన్న, దూదియా, చాంద్‌పాషా, కడారి కుమార స్వామి, విజయ్ కుమార్, చేనూరి రవి, చీర వెంకన్న, జైపాల్ రెడ్డి, దాసరి నరేష్, వైద్యాధికారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ సంవత్సరం నేరాలను తగ్గించాం

**- ప్రజలు విధిగా పోలీసులకు సహకరించాలి**

**- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్**

*మహబూబాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నేరాలను పూర్తి స్థాయిలో తగ్గించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నేరాల సంఖ్యను తగ్గించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 3488 కేసులను నమోదు చేయడం జరిగిం దని, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అదేవిధంగా నేరాల కట్టడిలో ప్రజలు విధిగా పోలీసులకు సహకరించాలని, శాంతిభద్రతల పరిష్కారమే ధ్యేయంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందని, అలాగే గతంలో హత్య కేసులతో పాటు, భూ తగాదాలు, ఎస్సీ, ఎస్టీ, డ్రంక్ అండ్ డ్రైవ్, పిడి యాక్టు, మిస్సింగ్, బైండోవర్, రోడ్డు ప్రమాదాలు, నల్లబెల్లం, గుట్కా, తదితర కేసులు నమోదయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.



## బాల్యం నుండే విద్యార్థులు సేవా దృక్పథం పెంపొందించుకోవాలి

**- లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పర్శురాములు**

*మహబూబాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

విద్యార్థులు బాల్యం నుండే సేవాదృక్పథం పెంపొందించుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పర్శురాములు అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలలో మహబూబాబాద్ లయన్స్ క్లబ్ ఏర్పాటుచేసిన సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి ఉపాధ్యాయులు మర్గదర్శకత్వంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా॥ కె. చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, లయన్స్ క్లబ్ సభ్యులు మాధవపెద్ది



వెంకట్ రెడ్డి, అశోక్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, రేగూరి వెంకన్న, రవీందర్, కెఎస్ఎన్ రెడ్డి, పివి ప్రసాద్,

## నేరాలు-దారుణాలు

## డాక్టరేట్ అవార్డు పొందిన ఎల్లస్వామి

*రఘునాథపల్లి, డిసెంబరు29 ప్రభాతవార్త :*



సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన చింత ఎల్లస్వామి అంబేద్కర్‌స్ఫూర్తితో విద్యారంగంలో అత్యున్నతమైనటువంటి డాక్టరేట్ అవార్డును అందు కున్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పరిష్కారాలు, రైతుకుటు ంబాల స్థితిగతులు అనే అంశంపై పరిశోధన చేసి థీసిస్ సమర్పించి నందుకు చారిత్రక ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ అవార్డును గురువారం ప్రకటించడం జరిగింది. ఈసందర్భంగా ఇబ్రహీంపురం గ్రామం నుంచి డాక్టరేట్ పొందినటువంటి మొట్టమొదటి వ్యక్తి డాక్టర్ చింత ఎల్లస్వామికి గ్రామస్థులు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు పాలకుర్తిలో పీఎంఈజీపీ అవగాహన సదస్సు

*పాలకుర్తి, డిసెంబరు29 ప్రభాతవార్త :*

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం(పీఎంఈజీపీ) ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకాలపై నిరుద్యోగ యువతకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సును శుక్రవారం పాలకుర్తిలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీఈప నల్లానాగిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పాల కుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల నిరుద్యోగ యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొని తమ సందేహాలను నివృత్తిచేసుకుని ఈ సద స్సును విజయవంతం చేయాలని అన్నారు. ఈ సదస్సుకు జనగామ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రమేష్ హాజరవుతారని తెలిపారు.

## నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*మహబూబాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

అయ్యప్పస్వామి మాల ధరించిన భక్తులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాల యం లో శ్రీ హరిహరిపుత్ర అయ్య ప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి సాయంత్రం 6 గంటలకు రావా లని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఆయన సతీమణి సీతా మహాలక్ష్మిలు కోరారు.


**IN THE HON'BLE COURT OF THE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT : HYDERABAD**

**O.S. No. 4406 OF 2022**

Between:
**State Bank of India,**
Barkathpura Branch,
Hyderabad. ...Plaintiff

AND

**Jarpala Raju** ...Defendant

To,
**Jarpala Raju, S/o Bikya**
# C/o Divyasri Jewellery Shop
Upstair, Khammam-507203.

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at 10.30 AM on 25.01.2023 in the above mentioned Court or else the matter will be determined on the basis of the available meterial without any further notice to you as ordered by the Court.

**Smt. RAPAKA ARUNA,** B.A. B.L.,
**Advocate**
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-500060.
**Cell: 9030617991**


# నిధులు వాపస్ ఇయ్యకుంటే రాజీనామాలు చేస్తాం!

**గళమెత్తిన గూడూరు మండల సర్పంచ్‌లు**

**పనులు చేయం..ట్రాక్టర్లు ముట్టుకోం...**

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

కేంద్ర నిధుల వినియోగం విశయంలో తమ ప్రమేయం లేకుండానే ప్రభుత్వం వేరే అవసరాలకు మళ్లించడం అన్యాయమంటూ గూడూరు మండల సర్పంచ్‌లు తమ గళమెత్తారు. తమకు తెలియకుండానే డిజిటల్ కీ సంతకాల ద్వారా డ్రా చేసిన కేంద్ర ప్రభుత్వ నిధులు తిరిగి వాపస్ ఇవ్వకుంటే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామంటూ హెచ్చరించారు. ఈమేరకు మండల సర్పంచ్‌ల పక్షాన పలువురు సర్పంచ్‌లు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం స్పందించకుంటే గ్రామాలలో ఎలాంటి పనులు చేయబోమని, ట్రాక్టర్లు కూడా తెచ్చి మండల పరిషత్ కార్యాలయంలో పెడతామని స్పష్టం చేసారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు కొన్ని ఇటీవల జమ చేసిన క్రమంలో గూడూరు మండలంలోని గ్రామపంచాయతీలకు కూడా నిధులు జమయ్యాయని, అయితే అధికారుల వద్ద ఉన్న డిజిటల్ కీ సంతకాల ద్వారా ఆ నిధులను వేరే అవసరాలకు మళ్లించారని, ఎలాంటి సమాచారం లేకుండా ఈ చర్యలకు పాల్పడి సర్పంచ్‌లను నిరాశకు గురి చేసారని ఆరోపించారు. ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతూ గ్రామపంచాయతీల స క్రమ నిర్వహణకు కృషి చేస్తున్న సర్పంచ్‌లు నిధులు లేక నానా తంటాలు పడాల్సి వస్తున్నదన్నారు. రాష్ట్ర నిధుల వినియోగానికి సంబంధించి జారీ చేస్తున్న చెక్కులు క్లియర్ కావడానికి నెలల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామపంచాయతిలకు పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని, డిజిటల్ కీలను సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు అప్పగించాలని డిమాండ్ చేసారు. 15వ ఆర్థికసంఘం నిధుల వినియోగానికి సర్పంచ్, ఉపసర్పంచ్‌ల నోట్‌ఫైల్ ఆధారంగానే చెక్కులు జారీ చేయాలని, తిరస్కరణకు గురైన ఎస్ఎఫ్‌సి చెక్కుల మొత్తాలను ఆయా గ్రామపం చాయతీల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని, గ్రామపంచాయతీల నుండి జారీ చేసే ట్రెజరీ



చెకు ్కలను ఫ్రీజింగ్ పేరుతో ఆపకుండా వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్లతో కూడిన మెమోరాండంను మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ కరణ్‌సింగ్‌కు అందజేసారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో పొనుగోడు, అయోధ్యాపురం, బ్రాహ్మణపల్లి సర్పంచ్‌లు నలమాస వెంకన్న, తులసీరాం, పూనెం యాకయ్యలతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌ల పక్షాన వారి ప్రతినిధులు కట్ల విష్ణు, అశోక్, సురేష్, రమేష్, లక్ష్మణ్, మోహన్‌రెడ్డి ఉన్నారు.

# రెడ్డి కార్పోరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

### రెడ్డి కులస్థులు ఐక్యతతో ఉండాలి
### 50 ఏళ్ల రెడ్డి వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలి
### రెడ్డి జాక్ జిల్లా అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి

*ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు రెడ్డి కులస్థులకు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాక్ ములుగు జిల్లా అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యకు రెడ్డి సంఘం నాయకులు పలు డిమాండ్లతో కూడిని వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ల ఆత్మ గౌరవం కోసం, ఆత్మ గౌరవ జీవనం కోసం, రాజ్యాంగ పరమైన హక్కుల సాధన కోసం రెడ్డి పెద్దలు, యువకులు ఏకంకావాలని ఆయన పిలుపునిచ్చారు. రూ. 5 వేల కోట్లతో రెడ్డి కార్పోరేషన్ ఏరా ్పటు చేయాలని, వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయాలని, 20 లక్షల విదేశీ విద్య అనే పథకానికి అర్హులైన పేద రెడ్లకు అమలు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన వృద్ధులకు రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల మాదిరిగా పేద రెడ్డి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ఇవ్వాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు గురుకుల స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ మధుసూదన్ రెడ్డి, మేడికొండ వెంకట్ రెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, పాషం మాధవ రెడ్డి, గంట రవీందర్ రెడ్డి, వేలూరి నారాయణ రెడ్డి, యాస పూలమ్మ, సామ కవిత, మిర్యాల యాదగిరి రెడ్డి, గున్నాల తిరుమల్ రెడ్డి, కంది జీవన్ రెడ్డి, బక్కి రెడ్డి, చల్లా హంస రెడ్డి, చింతల లింగారెడ్డి, రావుల సంపత్ రెడ్డి, చదువు రాంరెడ్డి, పింగిలి జయపాల్ రెడ్డి, యానల ఉపేంద్ర, నిమ్మల సుహాసిని, సుజాత, సరోజన, సమ్మక్క, బేతి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సబ్బాండ వర్గాల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం

### షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ పేదలకు వరం
### ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్
### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

*వెంకటాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

సబ్బండ వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసిర్ లక్ష్యమని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర అన్నారు. వెంకటాపూర్ మండల కేం ద్రంలో గురువారం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులు 70 మందికి చెక్కులు అందజేశారు. ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడీ ్ప చైర్మన్ మాట్లాడుతూ పుట్టిన పసిపాప నుండి కాటికి కాలు చాచే ముసలమ్మ వరకు కేసిఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పేదింటి బిడ్డకు ఆడ పెళ్లి కుటుంబానికి భారం కాకూడదని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఇంటికి కట్నంగా లక్ష నూట పదహార్లు ఇస్తూ ఆర్థికంగా బాసటగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. గ్రంథాలయం సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కేసిఆర్ కోసం ప్రజలు అండగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోలి రజిత శ్రీనివాస్, శ్రీరంజని ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ పోశాల వీరమల్లు, మధూకర్, అశోక్, లక్ష్మీ దశరథం, మేడారం బోర్డు డైరెక్టర్ తండ రమేష్, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, సీనియర్ నాయకులు మల్క రమేష్, బాషాబోయిన పోశాలు, కూరేళ్ల రామాచారి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, ఉమ్మడి సాంబయ్య, అంతటి రాము, మండల, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

*పినపాక, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా ఎంపీపీ గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జానంపేట గ్రామానికి చెందిన కొప్పుల అనసూర్యకు రూ.36వేలు, సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొడ్డు జ్యోతికి రూ.22వేలు, జగ్గారం గ్రామానికి చెందిన సల్లూరి రజితకు రూ.60వేలు, గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఉప్పాల సతీష్‌కు రూ.1,00,000 విలువ గల చెక్కులను బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ రవివర్మ, వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, బుల్లిబాయి. రాయల బాబు, పోనుగోటి కామేశ్వరరావు, స్థానిక సర్పంచ్‌లు బాడిశ మహేష్, కొర్సా లక్ష్మి, రూపావతి, గుమ్మడి అనంత, ఎంపీఈసీ చింతపాటి సత్యం, సల్లూరి లక్ష్మీనారాయణ, సిద్దయ్య, దుర్గం రాంబాబు, గుమ్మడి అశోక్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్, ఎస్సైని సన్మానించిన

### ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్
### డి.సి.సి.బి డైరెక్టర్, మాడ్గుల రమేష్

*వెంకటాపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయం సందర్శన సందర్భంగా వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, డిసిసిబి మాడ్గుల రమేష్ మండల తహసీల్దార్ మంజులకు, ఎస్సై ఎస్.కె తాజోద్దీన్ లకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు గౌడ్, అశోక్, మధూకర్, రెవెన్యు ఇన్స్‌పెక్టర్ రాజ కుమారి, రెవెన్యు అధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలతో మమేకమై పనిచేయాలి

### -ఏసీపీ శ్రీనివాసరావు

*పాలకుర్తి, డిసెంబరు29 ప్రభాతవార్త :*

పోలీసులు ఎప్పుడూ ప్రజలతో మమేకమై పనిచేయాలని వర్దన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు సూచించారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగ ఆయన మాట్లా డుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై స్పందించాలని ఆయన అన్నారు. ప్రతీ ఫిర్యాదుపై బాధితులకు వెంటనే న్యాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.




# త్రివేణి నమూనా పార్లమెంట్ పాలన

*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*




ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ పరిపాలన దక్షతను, విద్యార్థులకు అవగాహన ఇప్పించుట కొరకు త్రివేణి పాఠశాలలో నమూనా పార్లమెంట్‌ను నిర్వహించినట్లు డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్




మాట్లాడుతూ... ప్రాథమిక స్థాయి నుండి మాతృభాషతో పాటుగా జీవనోపాధికి అవసరమైన ఆంగ్ల భాషను అజెండాగా తీసుకొని ఎగువ సభ, దిగువ సభలను విద్యార్థినీ విద్యార్థుల చేత నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు తాము తీసుకున్న పాత్రలలో తమ నైపుణ్యతను ప్రదర్శించి శ్రోతల మనస్సులను పరవశింపచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యా సంస్థల అధిపతి వై వెంకటేశ్వరరావు, సి ఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, అకాడమిక్ ఇన్‌చార్జ్ ముస్తాపా, ఐటీ ఇన్‌చార్జ్ అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్, ట్రాన్స్‌ఫోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సోషల్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొని హర్షధ్వానాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నేడు డయల్ యువర్ ఆర్టీసీ డియం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో ఆర్టీసీ బస్సుల సౌకర్యం, రవాణా తదుపరి విషయాల తెలుసుకునేలా, అనుమానాలను నివృత్తి చేసుకునే విధంగా ప్రయాణికుల శుక్రవారం డయల్‌యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వి.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున భద్రాచలం డీపో పరిధిలోని ప్రయాణికుల ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని శాంతినగర్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, రామాలయం ఏరియా, కొంతలభాగం కూనవరం రోడ్డు మొదలగు ఏరియాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున పట్టణ ప్రజలు ఈ అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణి

*బొమ్మలరామారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :*



మండలంలోని హాజిపూర్ గ్రామానికి చెందిన గ్రామపం చాయతీ సిబ్బంది పరిద కిష్టమ్మ అనారో గ్యంతో చనిపోవడంతో వారి కుటుంబానికి నాగినేని పల్లి ఎంపిటిసి పక్కీరు రాజేందర్‌రెడ్డి 50 కిలోల బియ్యాన్ని పంపిణి చేశారు.

## రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్షలో వడ్లకొండ విద్యార్థిని ప్రతిభ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం వారు పాఠశాల స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు గణిత ప్రతిభా పోటీలను నిర్వహి



ంచారు. ఈ పోటీలలో జనగామ జిల్లా జడ్పీహెచ్ఎస్ వడ్లకొండకు చెందిన పదవ తరగతి విద్యార్థిని తెలుగు మీడియం విభాగంలో బొల్లం సాహితీ అత్యున్నత ప్రతిభ కనబరిచి హయత్‌నగర్ రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పోటీలలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్ర గణిత ఫోరం వారిచే రూ.2700నగదు పురస్కారం, ప్రశంసాపత్రం మోడల్‌తో సత్కరించబడి జనగామ జిల్లాను రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిపింది. ఈసందర్భంగా విద్యార్థినిని గౌడ్ టీచర్ మల్లవరం శ్రీధర్‌రెడ్డిలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సర్పంచ్ బొల్లం శారద, ఎస్ఎంసీ చైర్మన్ బర్ల సిద్దిమల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం, టీఎంఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మూల రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రకుమార్, జిల్లా బాధ్యులు వాసుదేవరెడ్డి, రవీందర్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నతస్థాయిలో నిలువాలని సూచించారు.

## పోచమ్మగుడి నిర్మాణానికి జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి 25వేల విరాళం

*లింగాలఘణపురం, డిసెంబరు29 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని ఎస్సీకాలనీలో నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయం నిర్వాహకుల అభ్యర్థన మేరకు భారస రాష్ట్ర యువనాయకులు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.25వేలు ఆర్థికసాయంగా విరాళంగా ప్రకటించగా గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి నిర్వాహక కమిటీ పెద్దలు మిడతపల్లి రామచందర్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో జీడికల్ దేవస్థాన ధర్మకర్తలు కొత్తకొండ గోవర్ధన్, కాటం రాజశేఖర్, వంగ సతీష్, సోమయ్య, జెగ్గం ఆనంద్, దేవాలయ నిర్వాహక కమిటీ సభ్యులు నల్ల మైసయ్య, నల్ల లక్ష్మయ్య, నర్సింగ చంద్రయ్య, నల్ల మల్లయ్య, ఎడ్లజాన్, కత్తుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యల సాధనకు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి

*రఘునాథపల్లి, డిసెంబరు29 ప్రభాతవార్త :*

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ పాత్రికేయులు ఐక్యపోరాటాలకు సిద్ధమవడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం రఘునాథపల్లి మండలంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో అన్ని మండలాల పాత్రికేయులు సమావేశం కావడం జరిగింది. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇళ్లస్థలాలు కేటా యించి ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీచేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఎలాంటి జీత భత్యం లేకుండా సమాజహితమే లక్ష్యంగా అనేక కష్టనష్టాలను ఓర్చుకుని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యసమస్యల సాధనకు వారధిగా పనిచేస్తూ నిస్వార్థంగా తమవృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్నారు. అయితే నేటికి ప్రభుత్వాల నుంచి సరైన ఆదరణ, ఆర్థిక చేయూత లభించక అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలను కేటాయించి ఇండ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో జారీచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను కేటాయించి ఇండ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో జారీచేయాలని, జర్నలిస్టులందరికి వారి కుటుంబ సభ్యులతోపాటు ఉచిత కార్పోరేట్‌వైద్యం అందించాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత కార్పోరేట్ విద్య అందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, చిలుపూర్, జఫర్‌గడ్, లింగాలఘణపురం మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*జఫర్‌గడ్, డిసెంబరు29 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. మండలకేంద్రంలో ఎమ్మెల్యే సందేశంతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్లస్టర్ ఇన్‌చార్జిలు అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరు కూడా ఎమ్మెల్యే రాజయ్య రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్లస్టర్ ఇన్‌చార్జి వారి క్లస్టర్‌లు వెళ్లి గ్రామశాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీటీసీ, ముఖ్యనాయకుల సమక్షంలో ఎమ్మెల్యే సందేశంతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అప్పగించాలన్నారు. లక్ష కరపత్రాలను ముద్రించడం జరిగిందని, అవి అందరికి అందేవిధంగా అందు బాటులో ఉన్నాయని, ప్రతీ ఒక్కరు కూడా రానున్న ఎనినకలు దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి, మొగిలి, గ్రామరైతు కోఆర్డినేటర్ కన్న సోమశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్, మండల గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు అబ్దుల్‌సలాం, నల్లబోయిన రాజు, సోషల్‌మీడియా ఇన్‌చార్జి జోగు వినయ్ పాల్గొన్నారు.



## సిరిసిల్ల రాజేశ్వరికి కొవ్వొత్తులతో అశ్రునివాళి

*జనగామ టౌన్, డిసెంబరు29 ప్రభాతవార్త :*

జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మృతిచెందిన బాల కవయిత్రి సిరిసిల్ల రాజేశ్వరికి గురువారం అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో అశ్రునివాళి ఘటించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సుద్దాల హనుమంతు జాతీయ అవార్డు గ్రహీత బాలకవయిత్రి చిన్నారి సిరిసిల్ల రాజేశ్వరి అస్తమయంతో మానవతా సాహితీలోకం చిన్నబోయిందని అన్నారు. చెదరని ఆత్మవిశ్వాసం ఆమె కవిత్వం సృజించారని అన్నారు. నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించిన రాజేశ్వరి జీవితాన్ని వైకల్యం చిన్నాభిన్నం చేసిందన్నారు. ఎక్కడా చెదరని గుండెనిబ్బరంతో కాళ్లను, చేతులుగా మలుచుకుని తన ఆత్మవిశ్వాసాన్ని అక్షరాలుగా నిలబెట్టి ఎన్నో కవితలు రాశారన్నారు. సంకల్పం ముందు వైకల్యం ఎంత.. దృఢచిత్తం ముందు దుర్భష్టం ఎంత.. ఎదురీత ముందు విధిరాత ఎంత.. పోరాటం ముందు ఆరాటం ఎంత.. రాజేశ్వరి రాసిన కవితను గమనిస్తే ఆమె అక్షరాల పనుదు అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహాచారి, కవులు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరచారి, పొట్టబత్తిని భాస్కర్, లగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్‌కుమార్, రంగరాజు ప్రసాద్, చిలుమోజు సాయికిరణ్, బుదారపు లావణ్య, చాపల మహేందర్, గూటం రమేష్, పొట్టబత్తిని శైలజ, సంకటి బాలనర్సయ్య, బషీర్ పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలు కృషిచేయాలి

### -జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

*జనగామ టౌన్, డిసెంబరు29 ప్రభాతవార్త :*

పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలు అందరూ కూడా కృషిచేయాలని జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో పురపాలక సంఘం, జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జీవ వైవిధ్య విజ్ఞాన ప్రదర్శన, ర్యాలీని జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అలాగే ప్రజలందరూ కూడా పర్యావరణాన్ని కాపాడేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్ అనిత, పల్లవి, వందేమాతరం ఫౌండేషన్ నాయకులు రాజు, ప్రవీణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు తప్పవు

*లింగాలఘణపురం, డిసెంబరు29 ప్రభాతవార్త :*

సీపీ వరంగల్ ఆదేశాల మేరకు జనవరి 1నుంచి నెంబర్‌ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్, డ్రైవింగ్‌లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే ఆ వాహనాలను సీజ్‌చేసి వారిమీద కేసులు పెట్టి కోర్టుకు తరలించడం జరుగుతుందని లింగాలఘణపురం ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. అలాగే అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీ, ధర్నా చేసిన వారిమీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రమాదాల బారినపడి లేదా ఇతర వేరే కారణాల వల్ల మృతిచెందిన వారి డెడ్‌బాడీలను ఇతరుల ఇంటిముందు గానీ రోడ్డుపైన గానీ పెట్టి డబ్బులు డిమాండ్ చేసిన వారి మీద కూడా కేసులు పెట్టి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. లింగాలఘణపురం మండల ప్రజలు గమనించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని ఆయన తెలిపారు.



# ప్రజాస్వామ్యానికి చీడపురుగులా మారిన గవర్నర్ వ్యవస్థ

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




కొత్తగూడెం, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మగా మారిన సమాఖ్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ మహాసభల పిలుపు మేరకు దేశవ్యాప్త నిరసనర, ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ, ప్రజా సంఘాల శ్రేణులు నల్లదుస్తులు, నల్లరిబ్బన్లు, నల్లజెండాలతో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని నినదించారు. బ్రిటిష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని, మోడీ ఆదేశాలతో ప్రజాస్వామ్యయుతంగా ఏర్పాటైన బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గవర్నర్ వ్యవస్థకు సంబంధంలేని విషయాల్లో జోక్యం చేసుకుంటూ ప్రజాస్వామ్యానికి చీడపురుగులా ఈ వ్యవస్థ మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, బండెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గరాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరెడ్డి, నలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వట్టికొండ మల్లికార్జున్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, వీరస్వామి, వంగా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పాఠశాల స్థాయి ఎల్టా పోటీలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):



ఇంగ్లీస్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా), తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్, భారతి ఫౌండేషన్‌తో కలిసి పాఠశాల స్థాయిలో స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలను నిర్వహించారు. జిల్లాలోని సమస్త ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సమిష్టిగా సమన్వయం చేసుకొని హెచ్ఎంలు సహకారంతో పోటీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని డీఈవో సోమశేఖరశర్మ ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణలో జిల్లా పరీక్షల సహాయ సంచాలకులు మాధవరావు, ఏఎంవో నాగరాజు శేఖర్‌తో పాటు ఎల్టా జిల్లా కన్వీనర్ షేక్ దస్తగిరి, కో కన్వీనర్‌లు జీఎం ప్రభాకర్, జహంగీర్ షరీఫ్‌లు జిల్లాలోని ఉపాధ్యాయులను హెచ్ఎంలను సమన్వయపర్చారని అన్నారు. పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను జనవరి 7వ తేదీన జరిగే మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని డీఈవో చెప్పారు. అదే విధంగా జనవరి 23న జిల్లాస్థాయి పోటీలు ఉంటాయని, జిల్లా వ్యాప్తంగా 836 మంది విద్యార్థులు పాఠశాల స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

## మూత్రశాలల నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోండి

### - న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త): విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఖమ్మంజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా అన్నారు. గురువారం న్యాయమూర్తి చంద్రుగొండలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో బాలబాలికలు 130 మంది చదువుతున్నప్పటికీ కేవలం రెండే మూత్రశాలలు ఉండటం చూసి విస్మయం వ్యక్తం చేశారు. ఈ విషం రాష్ట్ర హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ సభ్య కార్యదర్శి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేపట్టినట్లు చెప్పారు. హెచ్ఎం మాట్లాడుతూ... మన ఊరు మనబడి అనే పథకం కిందనాలుగు మూత్రశాలలు మంజూరైనట్లు న్యాయమూర్తికి వివరించారు.



## విద్యాహక్కును చట్టబద్ధం చేసి నిర్బంధ విద్యను ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి

### - న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం జిల్లా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, -న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా ప్రంగిస్తూ... భారత రాజ్యాంగంలోని అంశాలను ప్రస్తావించారు. మీరు చదువుకునేందుకు స్కూల్‌కు ట్రెంకు రావడం, ట్రెం ప్రకారం విద్యను అభ్యసించడం మీ ప్రాథమిక హక్కు అని అన్నారు. విద్య హక్కును చట్టబద్ధం చేసి నిర్బంధ విద్యను ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని అన్నారు. పిల్లలు విద్య నేర్చుకోవాల్సిన అవసరం గుర్తించాలని అన్నారు. బడిఈడు పిల్లలను ఎవరైనా ఎక్కడైనా పనిలో పెట్టుకున్నట్లు మీకు తెలిస్తే 1098కి తెలియపరిస్తే చర్యలు తీసుకుంటారని అన్నారు. పిల్లల హక్కులు, వారికి చట్టాలు కల్పిస్తున్న రక్షణ, ఆపత్కాలంలో సహాయార్థం తీసుకోవాల్సిన చర్యలు తదితర వాటి గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, తోట మల్లేశ్వరరావు, మెండు రాజమల్లు, మునిగడప వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, టీచర్లు పాల్గొన్నారు.

## అమెరికా వైస్ ప్రెసిడెంట్‌ను కలిసిన నల్లా సురేష్‌రెడ్డి

పాల్వంచ, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త): ఇటీవల అమెరికా దేశ వైస్ ప్రెసిడెంట్ కమలహారీస్‌ను పాల్వంచకు చెందిన శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ నల్ల సురేష్‌రెడ్డి కలిశారు. అమెరికా దేశంలోని వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ కమలహారీస్ సెకండ్ జెంటిల్‌మెన్ ఎం ఆఫ్ సౌత్ కరోలినా స్టేట్ రిప్రజెంటేటివ్ నల్ల సురేష్‌రెడ్డి కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు., ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలను వారికి వివరించడంతో పాటు సురేష్‌రెడ్డిని అభినందించారు. సురేష్‌రెడ్డి వెంట మధుసూధన్‌రెడ్డి ఉన్నారు.






## బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను పరామర్శించిన వనమా

కొత్తగూడెం, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):



బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, గౌరవ మంత్రి కేటీఆర్ మామ పాకాల హరినాథరావు మృతికి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పాకాల హరినాథరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేటీఆర్‌తో పాటు శైల కుటుంబ సభ్యులను ఓదార్చి దివంగత హరినాథరావు ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## గిరిజన సమస్యలను పరిష్కరించాలని వినతి

పాల్వంచ, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):



జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సేవాలాల్ సేన నాయకులు కోరారు. గురువారం కలెక్టరేట్‌లో డీఆర్వో అశోక్ చక్రవర్తిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు బర్మావత్ హరినాయక్, సేవాలాల్ సేన జిల్లా, మండల నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించి సమస్యలను వివరించారు. ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనియెడల గిరిజనులకు అన్యాయం జరుగుతుందని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, భద్రు నాయక్, ధర్మ జాగరణ జిల్లా అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, రాందాస్ నాయక్, లచ్చు నాయక్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆశీస్సులే అందరి శ్రీరామరక్ష

### - డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త): జగద్రక్షకుడు, ఆపద్బాంధవుడు అయ్యప్పస్వామి ఆశీస్సులే జగమంతటికి శ్రీరామరక్ష అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం టీఆర్ఎస్ నాయకులు శాతరాజుపల్లి ఆనంద్‌తో పాటు పది మంది స్వాములు ఇరుముడులు కట్టుకొని శబరిమలై వెళ్తున్న సందర్భంగా కొత్వాల వారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పూజారి బృందావనం నర్సింహమూర్తి, స్వాములు గాజుల కిరణ్, నారా చలపతి, శ్రీకాంత్, రామకృష్ణ, రవి, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, మహిళలు పాల్గొన్నారు.



# 70 విఫలం...120 సఫలమేనా?

## ప్లాస్టిక్ నిషేదం మరిచిన అధికారులు

కరకగూడెం,ప్రభాతవార్త:

ప్లాస్టిక్ నిషేదం...ఈ పధం విని చాలారోజులైంది కదూ. నిజమే కేంద్రం జులై 1 నుంచి 1 సారి వాడి పడేసే 70 మైక్రాన్లలోపు ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించింది.ఇది ఇంకా అమలుకు నోచుకోలేదంటే 2023 జనవరి 1 నుంచి 120 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ నిషేదిస్తోంది.ఇదీ మూణ్నాళ్ల ముచ్చటగా మారనుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**తొలిరోజుల్లో హడావుడి**

ఈ ఏడాది జులై 1 నుంచి పాలిథిన్ ఉత్పత్తులను నిషేదిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాం చొరవ తీసుకుని వినియోగాన్ని పూర్తిగా నియంత్రించాలని సూచించింది.ఈ మేరకు ప్లాస్టిక్ వ్యర్థాలు అదికంగా ఉత్పత్తియ్యే పట్టణాల్లో ప్రత్యేక దృష్టి సారించారు. తొలినాళ్లలో దాడులు ముమ్మరం నిర్వహించారు, నిల్వలుంటే స్వాదీనం



చేసుకోవడం, జరిమానాలు విధించడం చేశారు. అంతలోనే వర్షాలు మొదలయ్యాయి. జులై, ఆగస్టులో వరుస వానలతో నిషేదం మరుగున పడింది.వాతావరణం అదుపులోకి వచ్చాకైనా నియంత్రణకు కార్యాచరణ రూపొందించలేక పోయారు. జిల్లాలోని మన్సి పాలిటీల్లో, పంచాయతీల్లో చర్చలు తిసుకుంటున్న దాఖలాలు కనిపించడంలేదు. ప్రత్యామ్నాయం లేదని వ్యాపారులపై ప్రజల ఒత్తిడి ఉంది. కొంతమంది వ్యాపారులు రహస్యంగా వినియోగిస్తుండండంతో వినియోగదారులు వారి వద్దకే వెలుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలేవి లేక పోకడంతో సమస్య తలెత్తుతోందని చెబుతున్నారు.ఎక్కువ మందం ఉన్న సంచులు కొనుగోలు చేయాలంటే వ్యాపారులపై భారం పడుతుండటంతో గత్యంతరం లేక పాతవే ఉపయోగిస్తున్నారు.

**ప్రత్యేక బృందంతోనే సాధ్యం...**

ప్లాస్టిక్ నిషేదం అంటే పారిశుద్ధ్య విభాగం భాద్యతగా అంతా భావిస్తున్నారు.ఈ సిబ్బంది వానలొస్తే వరద కట్టడి చర్చలు, హరితహారం.పండగ ఏర్పాట్లు..ఇలా వివిధ పనుల్లో నిమగ్నమై నియంత్రణపై దృష్టి సారిం చలేక పోతున్నారు.గడువు,లేదా ఏదైనా ప్రత్యేక ఉత్తర్వులు వచ్చినప్పుడు, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టినప్పుడు మాత్రమే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. అది తూతూమంత్రంగా జరిమానాలతో సరిపెడుతున్నారు.అలా కాకుండా ప్లాస్టిక్ అమ్మకాలపై ప్రత్యేక బృందాలను నియమించి నిత్యా పర్యవేక్షణ చేపడితేనే నిషేధ లక్ష్యం సాధ్యపడుతుంది.

# ప్రతికార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటా

## - ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:

ప్రతికార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని, ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం మద్దులగూడెం గ్రామంలో జరిగిన పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పెద్దఎత్తున బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారన్నారు. తొలుత కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు బీఆర్ఎస్‌పార్టీలో చేరగా గులాబీ కండువాలు కప్పి ఆయన అందరినీ సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, కోఆప్షన్ సభ్యులు జావిద్‌పాష, సర్పంచ్ కొమరం జంపేశ్వరి, మండల అధ్యక్షులు ముత్యం బాబు, కార్యదర్శి ఆర్.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాల్గవ సారి శబరిమలైకు సైకిల్ యాత్ర

అశ్వాపురం,డిసెంబర్29,ప్రభాతవార్త.



నాల్గవసారి శబరిమలై సైకిల్‌పై వెళ్ళేందుకు నిర్ణయించుకున్నాడు జగ్గారం గ్రామానికి చెందిన బాలిన శ్రీను(గురుస్వామి శ్రీను).15యేండ్లుగా అయ్యప్ప మాల ధరిస్తున్న ఆయన గత మూడు పర్యాయాలు సైకిల్‌యాత్ర ద్వారా శబరిమలై వెళ్ళారు.నాల్గవసారి అయ్యప్ప దర్శనానికి గురువారం సైకిల్‌యాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11లేదా 12రోజులలో శబరిమలై చేరుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.50యేండ్లు పైబడిన ఆయన సైకిల్ యాత్ర పట్ల గ్రామస్తులు,మండలప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముక్కోటి ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



జనవరి 01,02వ తేదీలలో జరగబోయే తెప్పోత్సవం, ముక్కోటి ఏకాదశి పర్వదినాలను పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున వాటి ఏర్పాట్లను ఏఎస్పీ రోహిత్‌రాజ్ పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన సూచనలు సలహాలు చేశారు. వీఐపీలు కూడా వచ్చే అవకాశం ఉన్నందున వారి భద్రత ఏర్పాట్లపై స్థానిక పోలీసు అధికారులతో చర్చించారు. ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీ.ఐ నాగరాజురెడ్డి, ఎస్సైలు మధుప్రసాద్, శ్రీకాంత్, ట్రాఫిక్ ఎస్సై పీ.వీ.ఎన్.రావు, ఆలయ అధికారులు రవీంద్రనాథ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.



# మరో రైతు బలి కాకూడదు : ఎంపీ

## - ప్రమాదానికి కారణమైన అండర్‌బ్రిడ్జిని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

## - వాస్తవాన్ని కండ్లకు కట్టినట్లుగా వార్త రాసిన వార్తా రిపోర్టర్‌ను అభినందించిన ఎంపీ

చంద్రుగొండ, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:

చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన పోడియాల రామలక్ష్మి అనే మహిళా రైతు మంగళవారం గూడ్స్ రైలు ఢీకొని మృతి చెందిన సంఘటనపై వార్తా రిపోర్టర్ క్షుణ్ణంగా అధ్యయనం చేసి రామలక్ష్మి మృతికి కారణమైన విషయాన్ని గుర్తించి ప్రజలకు కళ్లకి కట్టినట్లుగా రైల్వే అధికారుల నిర్లక్ష్యంతో రావికాంపాడు గ్రామానికి ఆనుకొని ఉన్న రైల్వే ట్రాక్ గ్రామాల్లో వందల మంది రైతులు ట్రాక్ దాటేందుకు రైల్వే అధికారులు అండర్‌బ్రిడ్జి నిర్మించారు. ఆ బ్రిడ్జి నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యంతో బ్రిడ్జి నిర్మించడంతో అండర్‌బ్రిడ్జి కింద ఐదడుగుల లోతు నీరు చేరి ఎటూ వెళ్లేందుకు



వీలు లేకుండా ఆ బ్రిడ్జిని నిర్మించడంతో రోజు మాదిరిగానే రామలక్ష్మి బ్రిడ్జి కింద నుంచి వెళ్లేందుకు నీరు ఉండటంతో బ్రిడ్జిపై నుంచి దాటి వెళ్తున్న క్రమంలో ప్రమాదశాత్తు గూడ్స్ రైలు ఢీకొని మృతి చెందిన ఘటనపై వార్తా పత్రికలో శీర్షికమైన కథనంపై స్థానిక బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా బాబు స్పందించి రావికంపాడులో రామలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి పక్కన అందరూ బ్రిడ్జిని బాబు చూసి జరిగిన ఘోరాన్ని వార్తా పత్రికలో కట్టినట్లుగా ప్రచురమైందని అన్నారు. వెంటనే అధ్యక్షుడు బాబు స్పందించి ఎంపీ నామా నాగేశ్వరరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో గురువారం మండలంలో పర్యటనలో పరిశీలిద్దామన్న నామా, మెచ్చ అన్నట్లుగానే మండలంలో పర్యటనలో రావికంపాడు గ్రామంలో రామలక్ష్మి కుటుంబాన్ని వారు పరామర్శించారు. రామలక్ష్మి మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు రామలక్ష్మి మృతికి ముమ్మాటికి రైల్వే అధికారుల నిర్లక్ష్యమే అంటూ వారికి తెలపడంతో ఘటన స్థలాన్ని పరిశీలించేందుకు రైల్వే అండర్‌బ్రిడ్జి వద్దకు వెళ్లి చూడగా ఒక్కసారిగా నామా, మెచ్చ అవాక్కయ్యారు. ఇది ముమ్మాటికి రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందంటూ సంబంధిత అధికారులతో మాట్లాడి వారిపై చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. అండర్‌బ్రిడ్జి కింద నీటిని తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. మరో రైతు బలి కాకూండా వెంటనే చర్యలు తీసుకునేందుకు గ్రామ సర్పంచ్‌ను లెటర్ ద్వారా జరిగిన అన్యాయాన్ని నివేదిక తమకు ఇవ్వాలని కోరారు. బ్రిడ్జి నిర్మించినర అధికారులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇస్తూ అండర్‌బ్రిడ్జి ఫోటోలను నామా తమ సెల్‌ఫోన్‌లో తీసుకొని రామలక్ష్మి మృతికి కారణం బ్రిడ్జి నిర్మించిన అధికారులే అన్నట్లుగా కళ్లకు కట్టినట్లుగా వార్తా పత్రికలో ప్రచురమైన వార్తా వాస్తవంగా ఉందంటూ అందరి ముందే వార్తా రిపోర్టన్‌ను అభినందించారు. మీలాంటి వారు సమాజానికి ఎంతో అవసరం అంటూ షేక్‌హ్యాండ్ ఇచ్చారు.

# గురుకులం పిల్లలకు రగ్గులు, బ్యాగులు పంపిణీ చేసిన ఆర్‌సీవో

భద్రాచలం(ఐటీడీఏ), ప్రభాతవార్త :

భద్రాచలం గిరిజన గురుకులం బాలికలకు ప్రభుత్వం అందజేసిన రగ్గులు, పాఠశాల, కళాశాల బ్యాగులు భద్రాచలం ఐటిడిఏ ఏపీవో (జనరల్) గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి హెచ్.డేవిడ్‌రాజ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం అందజేసిన ఈ సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకుని విద్యలో మరింత రాణించాలని సూచించారు. పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా ఓ వైపు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే మరోవైపు విద్యపై దృష్టి సారింఇ అత్యున్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. 10వ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు కైవసం చేసుకునేలా బాలికలకు తగిన తర్ఫీదు ఇవ్వాలని



ఆయన పాఠశాల, కళాశాల అధ్యాపకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రదాచలం గిరిజన గురుకుల, పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఎం.దేవదాఉ, టీచర్‌లు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నిజరూపంలో పర్ణశాల రామయ్య దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు గురువారం నిజరూపంలో (శ్రీరామవతారం) భక్తులకు దర్శనమిచ్చారు. అధ్యయనోత్సవాలలో భాగంగా ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, 13వ పాశురం స్వామి వారికి విన్నపం చేశారు. ఉత్సవమూర్తులకు తిరుమంజన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారు నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిజరూపంలో ఉన్న స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పర్ణశాల విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం హరికథ కార్యక్రమం, స్వామి వారి యొక్క సేవా కార్యక్రమం, విశేష ప్రసాద నివేదన, ఆరాధన, తిరువీధిసేవ, ఆరగింపు, తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా శుక్రవారం స్వామి వారు బలరామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆలయ స్పెషల్ ఆఫీసర్ నిరంజన్‌కుమార్, సూపరింటెండెంట్ కిషోర్, ఆలయ ఇంచార్జ్ చంటి, ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే పర్యటన

### -కే.లక్ష్మీపురంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య బుధవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గౌరవరం గ్రామానికి చెందిన సున్నం సమ్మయ్య కుటుంబాన్ని పొడిగూడెం గ్రామానికి చెందిన కంగాల ఆదమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. మండల పరిధిలోని కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా ఇంటికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన స్వగృహానికి వచ్చిన ఎమ్మెల్యే వీరయ్యను దేవా కుటుంబసభ్యులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరపు అప్పలరెడ్డి, లంకా శివకుమార్, తోటమళ్ళ సంగీతరావు, కుర్సం మారయ్య, గూడపాటి సతీష్, సాల్మన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ఎస్సై సంతోష్‌కుమార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతిముర్ము బుధవారం బూర్గంపహాడ్ మండలంలో ఐటీసీ పీఎస్‌పీడీలో దిగి భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దర్శనానికి వెల్లి మళ్ళీ తిరిగి ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో విందు ఏసి వెళ్లిన రాష్ట్రపతి పర్యటన ఎటువంటి అవాంతరాలు జరగకుండా విజయవంతం అవ్వడానికి అధికారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలకు సహకరించినటువంటి మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎస్సై పీ.సంతోష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మేజర్ గ్రామపంచాయతీగా ఉంటేనే భద్రాచలం ప్రాంతానికి మనుగడ

### -ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ వాసుల రౌండ్‌టేబుల్ సమావేశం

భద్రాచలం, ప్రభాతవార్త :




జీవో నెంబర్ 45 ద్వారా భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై భద్రాచలంలోని పురప్రముఖులు, మేధావులు, వ్యాపార, వర్తక, ప్రజాసంఘాలు, ఇతర పార్టీల అభిప్రాయం తెలుసుకునేందుకు భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య తన క్యాంపు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు, ఇతర పార్టీల నాయకులు మాట్లాడుతూ .. భద్రాచలం ప్రాంతానికి దేశంలోనే ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఎంతో విశిష్టత కలిగిన పుణ్యక్షేత్రాన్ని మూడు పంచాయతీలుగా విడగొట్టడం చాలా దుర్మార్గమైన ఆలోచన అని అన్నారు. జీవో నెంబర్ 45 ద్వారా తీసుకువచ్చిన ఈ మూడు పంచాయతీల విధానానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజాప్రతినిధిగా పొదెం వీరయ్య చేసే ఏ పోరాటానికైనా కలిసి పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. ప్రజల భద్రాచలం ప్రాంత ప్రజల నిర్ణయం తీసుకోకుండా ఇక్కడి వ్యాపార వర్తక సంఘాల వారిని నట్టేట ముంచే విధంగా జీవో నెంబర్ 45 ద్వారా మూడు పంచాయతీలుగా భద్రాచలం విభజించడానికి నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాని జీవో నెంబర్ 45 ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు భద్రాచలం ప్రాంత ప్రజలను, వ్యాపార, వర్తక, కులసంఘాల వార్లను కలుపుకుని ఒక కార్యాచరణ రూపొందించి పోరాటం చేద్దామని ఈ పోరాట సెగ హైద్రాబాద్‌కు తగిలే విధంగా కార్యాచరణ రూపొందించుకుందామని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, సీ.హెచ్.శ్రీనివాస్, అడిసిమిల్లి జగదీష్, కురిచేటి శ్రీనివాస్, సోమరౌతు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, జిందా, సలీమ్, నాగేశ్వరరావు, చెంచు సుబ్బారావు, రంగారెడ్డి, గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షుడు కామిశెట్టి కృష్ణార్జునరావు, గౌడ్ సంఘం నాయకుడు శ్రీనివాస్, టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాస్,, కుంచాల రాజారాం, ఎస్కె అజీం, అశోక్, వాసు, ప్రజాసంఘాల నాయకులు, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మైథిలిరెడ్డి, బొలిశెట్టి రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి -సీపీఐ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఫెడరల్ వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ మండల నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యుడు పేరాల శ్రీనివాస్ మాట్లాడుతూ .. బ్రిటిష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థ వలన ప్రభుత్వాలను ఈ రోజు వారి ఇష్టం వచ్చినట్టుగా ఆడించే విదంగా, కేంద్ర ప్రభుత్వం చెప్పిన విధంగా చేస్తూ కీలుబొమ్మలాగా వ్యవస్థ మారిందని మండిపడ్డారు. కావున ఈ వ్యవస్థను రద్దు చేసి ఫెడరల్ వ్యవస్థను కొనసాగించాలని, రాజ్యాంగ నిర్మాత అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయకార్యదర్శిలు పాండవుల భిక్షం, సిద్దార్థ సుబ్బారెడ్డి, బాలకృష్ణ, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా నాయకులు జహీర్, మహిళా సంఘం నాయకురాలు గౌస్యబేగం, మల్సూర్, శివ, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అస్సాం పరుగుపోటీలకు ఆదివాసీ “కుమారి”

### -అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీ సీనియర్ విభాగం 10కే.ఎం పోటీలకు ఆదివాసీ బిడ్డ ఎంపిక

### -పరుగు పోటీలలో ప్రతిభ చాటుతున్న కోయనర్సాపురం విద్యార్థిని

### -రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎన్నో పథకాలు సాధించిన ఆదివాసీ క్రీడాకారిణి

### -అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీలో ప్రతిభను కనపరచాలని ఆశిద్దాం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్ధిని పరుగుపందెం పోటీలలో తన ప్రతిభను చాటుతూ ముందుకు దూసుకుని వెళ్తుంది. అందుకు నిదర్శనమే ఇటీవల మహబూబాబాద్‌లో జరిగిన నేషనల్ సెలక్షన్‌లో క్రాస్ కంట్రీ సీనియర్ విభాగం 10కే.ఎం రన్నింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభను చాటడంతో జనవరి 2023లో అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపికైంది. వివరాలలోకి వెళితే భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం మండలం కోయనర్సాపురం గ్రామానికి చెందిన పాయం ముద్దరాజు, వీరమ్మల కుమార్తె పాయం కుమారి చిన్ననాటి నుండి ఆటలపై మక్కువతో సాధన చేసి పరుగుపందెంలో రాష్ట్ర స్థాయిలో అనేక మెడల్స్‌ను సాదించింది.



నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన పాయం కుమారి తన ప్రాథమిక విద్యను తన స్వ గ్రామం కోయనర్సాపురంలో అభ్యసించింది. 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిభా బాలికల విద్య కేంద్రంలో చదివి ఇంటర్, డిగ్రీ విద్యను ఖమ్మంలో చదివింది. ప్రస్తుతం ఎం.ఏ పొలిటికల్ సైన్స్ ఖమ్మంలో చదువుతుంది. పరుగు పందెలలో పాఠశాల స్థాయి నుండే తన ప్రతిభను చాటుతుండడంతో పాఠశాలల స్థాయిలో జరిగే జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అనేక పథకాలను సాధించి అందరి మన్ననలు పొందింది. ఆమె ప్రతిభను చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 కే.ఎం పరుగు పందెలలో కోచ్‌ను నియమించింది. ప్రస్తుతం హైద్రాబాద్‌లోని శ్రీనివాస్, శివకుమార్ ఆధ్వర్యంలో 10 కే.ఎం పరుగు పందెంలో ప్రతిభ కనపరిచేందుకు కోచింగ్‌ను తీసుకుంటుంది. ఇదిలా ఉండగా ఫిబ్రవరి 2022వ కర్ణాటకలో జరిగిన ఆలిండియా క్రాస్ కంట్రీ 10కే.ఎంలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనపరిచి సెలక్టర్ల దృష్టికి వెళ్ళింది. ఇటీవల డిశంబర్ 18న మహబూబాబాద్‌లో జరిగిన క్రాస్ కంట్రీ 10 కే.ఎం పరుగుపందెం పోటీలలో ప్రతిభను కనపరచడంతో నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యింది.

**-అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీ పోటీలకు**

జనవరి 7,2023 నుండి అస్సాం రాష్ట్రం గౌహతిలో జరిగే నేషనల్ క్రాస్ కంట్రీ పోటీలలో సీనియర్స్ విభాగం షించాయిన్ షిప్ పోటీలకు ఎంపికైన పాయం కుమారి జనవరి 04వ తేదీన అస్సాంకు బయలుదేరనుంది. జనవరి 8న క్రాస్ కంట్రీ 10 కే.ఎం.పోటీలలో కుమారి పాల్గొననుంది. ఇప్పటికే అనేకమెడల్స్ సాధించిన కుమారి అస్సాంలో జరిగే క్రాస్ కంట్రీ పోటీలలో ఉత్తిమ ప్రతిభను చాటాలని, ఏజెన్సీలో ఉన్న ఆదివాసీలు గర్భించదగ్గ బిడ్డగా విజయాలు సాధించాలని ఆశిద్దాం.




# బొగ్గురవాణాలో రికార్డు సృష్టించిన మణుగూరు ఏరియా

- సమిష్టికృషితోనే రికార్డు సాధన సాధ్యం
- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:* సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బొగ్గు రవాణాలో రికార్డు సృష్టించిందని ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రతిసంవత్సరం నిర్దేశిత వార్షికలక్ష్యం సాధించడంలో ఏరియాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మణుగూరు ఏరియా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ నెల 28న 63,534 టన్నుల బొగ్గు రవాణా చేసి గతంలో రికార్డు అయిన 60,082టన్నుల బొగ్గు రవాణాను అధిగమించి సింగరేణిలో చరిత్ర సృష్టించిందన్నారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ మార్గదర్శకంతో సంస్థ డైరెక్టర్ల సూచనలతో ఈ సరికొత్త రికార్డు సాధించడం సాధ్యమైందన్నారు. సమిష్టికృషితోనే రికార్డు సాధించడం జరిగిందన్నారు. ఇదేస్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో మరిన్నిరికార్డులు అధిగమించి నిర్దేశిత ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను నాణ్యతా ప్రమాణాలతో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆయన అన్నారు. ఏరియాలోని ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులను, యూనియన్ ప్రతినిధులను, డిపార్ట్మెంట్ ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు.



## ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*



మణుగూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేయనున్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం భూమిపూజ నిర్వహించారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, వైస్ఎంపీపీ కేపీరావు, బీఆర్ఎస్పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పుచ్చకాయల శంకర్, చెన్నకేశవులు, నామా వెంకటేశ్వరరావు, కుడిపూడి కోటేశ్వరరావు, రహీమ్, రమణ, కమ్మసంఘం నాయకులు మల్లిడి లోకేశ్వరరావు, భాస్కరరావు, కుడిపూడి వెంకటేశ్వరరావు, దొడ్డపనేని రాంగోపాల్, ప్రసాద్, రవి, ఈరెల్లి అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన తుడుందెబ్బ రాష్ట్రనాయకులు ఆలెం కోటి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*



తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు ఆలెం కోటి గురువారం బీఎస్పీలో చేరారు. తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, సీనియర్ నాయకులు నల్లగట్ల రఘుల ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్కుమార్ సమక్షంలో రాజ్యసభసభ్యులు రామ్జీ గౌతమ్ ఆలెం కోటికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఎస్పీ నాయకులు ఈసంపల్లి శివకుమార్, నారపోగు దుర్గాప్రసాద్, కొమరం సైదులు, మడకం శ్రీనివాస్, గొగ్గెల నారాయణ, కొమరం శ్రీను, సోయం సుక్కన్న, పూనెం రవి, ముగేష్, పెద్దరవి, మిడియం రమేష్, సొంబాబు, పూనెం రమేష్ ఉన్నారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దుచేయాలి

- అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ నిరసన ధర్నా

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*



గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని, పెడరల్ వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్రసమితి పిలుపు మేరకు గురువారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్రావు, ఆర్.లక్ష్మీనారాయణ, సొందె కుటుంబరావు, అక్కి గురవయ్య, తోట రమేష్, ఎస్కే నాయుడు, జక్కుల రాజబాబు, రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్గాంధీ విగ్రహాన్ని పున:ప్రతిష్టించాలి

- మణుగూరు తహాశీల్దార్కు కాంగ్రెస్పార్టీ నాయకుల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*



మణుగూరు పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్గాంధీ విగ్రహాన్ని పున:ప్రతిష్ట చేయాలని కోరుతూ.. మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కె.నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్రెడ్డి, కొర్సా ఆనంద్, బోగినేని వరలక్ష్మీ, పెనుగొండ సాంబశివరావు, పల్లపు సంపత్, సోలం శివ, గుండాల శివ, కలబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలవెలుగుకు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:*

మణుగూరు మండల కేంద్రంలోని సంతోష్నగర్ గ్రామంలోగల బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్పీ ఉద్యోగి వరచూరి శ్రీనివాసరావు తన కుమారుడు సాయివంశీకృష్ణ జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం క్వింటా బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నాసర్పాషా, జ్యోతి, భాస్కరరావు, మంగతాయారు, లలిత, రమేష్, బి.జగన్మోహన్రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రబీకి జనవరి 1నుండి తుమ్మల చెరువు సాగునీరు విడుదల

*అశ్వాపురం,డిసెంబర్29,ప్రభాతవార్త.*



మండలంలోని అతిపెద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు కింద రబీసాగుకు జనవరి ఒకటవ తారీఖు నుండి సాగునీరు విడుదల చేయనున్నట్లు మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,ఆయకట్టు కమిటీసభ్యులు తెలిపారు.గురువారం వారు తుమ్మలచెరువును సందర్శించారు.అలుగుతూము నుండి వృధాగా పోతున్న నీటిని చదలవాడ కాలువకు మళ్ళించి,ఊరవాయ కాలువ మరియు అలుగునీళ్ళు పోయు షట్టర్లను పూర్తిగా మూసి వేసేందుకు ఇరిగేషన్ అధికారులకు సూచించనున్నట్లు తెలిపారు.సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా బెరికట్టు మరియు కాలువల షట్టర్లను బిగించేందుకు అధికారులను కోరనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు ఆవుల రవి,కనకమేడల కోటేశ్వరరావు,గట్టుమల్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*అశ్వాపురం,డిసెంబర్29,ప్రభాతవార్త.*



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 24వేల రూపాయల చెక్కును గురువారం తుమ్మలచెరువు పంచాయితీలోని భీమవరంకు చెందిన పాయం అర్జయ్యకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ చేతులమీదుగా అందజేశారు. సూదిరెడ్డి సులక్షణ,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్ర o,తుమ్మలచెరువు సర్పంచ్ బంధం సంధ్యారాణి, పార్టీ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,చిలకా వెంకటరామయ్య, కంసాని సత్యనారాయణ, ముత్యాల నర్సింహారావు,ఈసంపల్లి పున్నారావు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సింగరేణీయులకు మెడికల్ కళాశాలల్లో ప్రత్యేక రిజర్వేషన్ అమలు పట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:* ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశం ద్వారా సింగరేణి కార్మికుల పిల్లలకు మెడికల్ కళాశాలల్లో ప్రత్యేక రిజర్వేషన్ కేటాయింపుపట్ల మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్రావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులంటే సీఎం కేసీఆర్కు ఎనలేని ప్రేమ ఉందన్నారు. ప్రకృతికి విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ దేశానికి వెలుగులు ప్రసాదిస్తున్న సింగరేణి కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలకు మెడికల్ కళాశాలల్లో ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేసే విధంగా సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్కు, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఒక్కరోజు బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సింగరేణి సరికొత్త రికార్డు



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణిలో బుధవారం ఒక అరుదైన రోజు. ఈ ఒక్కరోజులోనే బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఒక్కరోజే 2.53 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 2.46 లక్షల టన్నుల బొడ్గ ఉత్పత్తి, 44 వ్యాగెన్లలో బొగ్గు రవాణా చేసి సరికొత్త రికార్డు సృష్టించడంతో సింగరేణి సీఎండి ఎన్.శ్రీధర్ సింగరేణీయుల్ని అభినందించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ఒక్కరోజే ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి షిఫ్టు మొదలుకొని రాత్రి షిఫ్టు వరకు 24 గంటల వ్యవధిలో ఉత్పత్తి, రవాణా చేయడం విశేషం. తద్వారా ఇదే నెల 20వ తేదీన తాను నెలకొల్పిన 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.35 లక్షల టన్నుల రవాణా రికార్డును తిరగరాసింది. బొగ్గు రవాణాకు దక్షిణ మధ్య రైల్వే సహకారంతో గరిష్ట స్థాయిలో 44 రైలు బండ్ల (రేకులను) వినియోగించడం కూడా సరికొత్త రికార్టే అని చెప్పొచ్చు. దీనిపై సీఎం ఎన్.శ్రీధర్ తన హర్షం వ్యవక్త చేశారు. దీనికి కృషి చేసిన ఉద్యోగులు, అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి చేయాలని కోరారు. ఇటీవల ఆయన నిర్వహించిన అన్ని ఏరియాల జీఎంల సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా మిగిలిన 90 రోజుల్లో రోజుకు కనీసం 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆదేశించగా, బుధవారం అన్ని ఏరియాలు కలిసి ఈ లక్ష్యాన్ని దాటాయి. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో మొత్తం 11 ఏరియాలుండగా, వీటిలో బుదశారం సాధించిన రవాణా రికార్డులో మణుగూరు ఏరియా తనవంతుగా 64 వేల టన్నుల బొగ్గును అందించి మొదటి స్థానంలో నిలిచింది. కొత్తగూడెం ఏరియా 51 వేల టన్నులతో రెండో స్థానంలో నిలవగా, మిగిలిని అన్ని ఏరియాలు కూడా రోజువారి నిర్ధేశిత లక్ష్యాలు దాటి బొగ్గు ఉత్పత్తి చేశ్శారు. కొత్తగూడెం ఏరియా నుంచి 11 రైలు బండ్ల ద్వారా, మణుగూరు 9, శ్రీరాంపూర్ ఏరియా నుంచి 7 రైలు బండ్ల ద్వారా బొగ్గు రవాణా చేశారు. మొత్తం మీద ఈ ఏడాది ఇప్పటి వరకు 2591 రైలు బండ్ల ద్వారా, 465 లక్షల టన్నుల బొగ్గును వినియోగదారులకు సరఫరా చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి మరింత ఉత్పత్తి, రవాణాని చేయాలని ఆశిద్దాం..

## సీపీఐ బలోపేతంలో తేజం కృషి గణనీయం

టేకులపల్లి, ప్రభాతవార్త : టేకులపల్లి మండలంలో సీపీఐ పార్టీ బలమైనదిగా చేయడంలో నల్లమాసు తేజం చేసిన కృషి ఎంతో ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆ పార్టీ మాజీ మండల కార్యదర్శి నల్లమాసు తేజం సంతాపసభ బుధవారం బొమ్మనపల్లిలో జరిగింది. గత ముప్పై ఏళ్లుగా పార్టీ బలోపేతం చేశారని, బొమ్మనపల్లి, శంభునిగూడెం పంచాయతీలు సుజాతనగర్ నియోజకవర్గంలో ఉన్నప్పుడు రజబ్అలి గెలుపుకు కృషి చేశారని అన్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను, బంధువులు, మిత్రులను పరామర్శించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, గుప్తల సత్యనారాయణ, నారాటి ప్రసాద్,



కె.సారయ్య, ఏపూరి బ్రహ్మం, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేస్ ఎల్లయ్య, గుగులోత్ రాంచందర్, ఐతా శ్రీరాములు, పీఏసీఎస్ అధ్యక్షుడు లక్కినేని సురేందర్‌రావు, నల్లమాసు రాజన్న, గుగులోత్ శ్రీను, దేగల రమేష్, కోరుకొప్పుల వెంకన్న, నరసింహారావు, రాంజీ, నరేందర్, మల్లేష్, బండి రాధ, బండి వీరభద్రం, సతీష్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన జర్నలిస్టులు

మరిపెడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ఇటీవల హైద్రాబాద్‌లో మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకొని తన స్వగ్రామమైన చిన్నగూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామానికి వచ్చిన డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్‌ను మహబూబాబాద్ జిల్లా దళిత జర్నలిస్టులు తన స్వగృహంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి గురువారం పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య క్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొర్రె చిట్టిబాబు, జిన్న లచ్చయ్య, కట్కూరి ప్రసాద్, కిరణ్, శ్రీనివాస్, సహదేవ్, సిలివేరు ఉపేందర్, బొడ్డు అశోక్, మెరుగు సంజీవ, వంకాయలపాటి తిరుమలరావు,



శ్రావణ, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల స్థలంలో అక్రమ నిర్మాణాలు

**- అధికారుల కనుసైగల్లో- ఇటీవల కలెక్టర్‌కు విన్నవించిన ఫలితం లేదు - ఆందోళన చెందుతున్న జర్నలిస్టులు**

కురవి, డిసెంబర్ 29, ప్రభాతవార్త: గతంలో వివిధ పత్రిక, టివి ఛానల్స్‌లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మండల కేంద్రంలోని సర్వే నెం. 747లో ఉన్న భూమిని సుమారు 15 మంది జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం కేటాయించారు. అయితే గత కొన్ని రోజుల నుండి కొంతమంది రాజకీయ నాయకులతో పాటు ఇతర వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే విషయంపై గత కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించుకున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు నెలల క్రితం జర్నలిస్టులకు ఇచ్చిన స్థలంలో ఎమ్మెల్యే



రెడ్యానాయక్ డబుల్ బెడ్‌రూంల కోసం శంఖుస్థాపన చేశారని జర్నలిస్టులు అంటున్నారు. అయితే ఇదే విషయంపై తహశీల్దారుతో పాటు సంబంధిత అధికారులను వివరణ కోరితే అలాంటిదేమి జరగదని పొంతన లేని సమాధానం చెబుతూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇచ్చిన ఇంటి స్థలంలో కొంత మంది వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని ఆపి అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.




## కారుణ్య నియామకాల ముఖాముఖి



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో బుధవారం కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ముగ్గురు ఉద్యోగుల వారసులకు జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు మాట్లాడుతూ ఏరియాలోని జేకే-5 ఓసీలో ఇద్దరు, కోయగూడెం ఓసీ నుంచి ఒకరు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కుటుంబ సభ్యులకు సాక్షుల సమక్షంలో ముఖాముఖి నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేశారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తర్వాత అందరిని వైద్య పరీక్షల కొరకు పంపించి తర్వాత నియామక ఉత్తర్వులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, కోయగూడెం ఓసీ మేనేజర్ సౌరబ్ సుమన్, సీనియర్ పర్సనల్ అధికారి పి.కృష్ణ, మేనేజ్మెంట్ ట్రైనీ సాయిస్వరూప్, సీనియర్ అసిస్టెంట్లు జి.రవి, జె.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ నామినేషన్ ఫారాల సవరణ

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్‌లో భాగంగా సీఎంపీఎఫ్ సభ్యుల నుంచి తాజా నామినేషన్ ఫారంలను తీసుకోవాలని ఏరియా జీఎం ఎం.షాలేమురాజు బుదవారం తెలిపారు. ఇందులో భాగంగా సీఎంపీఎఫ్ ధన్‌బాద్ వారి సలహాల మేరకు ఆన్‌రోల్‌లో ఉన్న ఉద్యోగులందరి నుంచి సవరించిన నామినేషన్ ఫారంలను స్వీకరించాలని, వాటిని మరలా సీఎంపీఎఫ్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అలా చేస్తే సభ్యుల వ్యక్తిగత డేటా, సమస్యలను వేగవంతంగా పరిష్కరించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఇటి నామినేషన్ ఫారంలను నింపి సంబంధిత అధికారి గని, విభాగాల ద్వారా ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 20వ తేదీలోపు సమర్పించాలని తెలిపారు.



## తేజం లేని లోటు తీర్చలేనిది

టేకులపల్లి, ప్రభాతవార్త :



టేకులపల్లి మండల సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లమాసు తేజం లేని లోటు తీర్చలేనిదని పలువురు నాయకులు కొనియాడారు. మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో బుధవారం తేజం సంతాపసభ జరిగింది. రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌లు నల్లమాసు తేజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ రామ, బానోత్ కిషన్, పాపానాయక్, సురేందర్‌నాయక్, చీమల సత్యనారాయణ, శివకృష్ణ, కాలె ప్రసాదరావులు పాల్గొన్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):*

రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని ఆసుపాక, గుంటిమడుగు గ్రామాల్లో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు పోడుభూములను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి మాట్లాడుతూ పోడుభూములకు హక్కు పత్రాలు ఇచ్చేది లేదు, గిరిజనుల బ్రతుకులు మారేది లేదని ఇదిగో అవిగో హక్కుపత్రాలు అంటూ అడవి బిడ్డలను ఊరిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. వెంటనే ఆదివాసీలు భూ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా అధిష్ఠానం అనుమతితో త్వరలో నియోజకవర్గంలో ఇందిరమ్మ పోడు గర్జన



భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో తుమ్మ రాంబాబు, మద్దిశెట్టి సత్యప్రసాద్, తాండ్ర ప్రభాకర్‌రావు, దారం గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ



*ఆలేరుటౌన్, డిసెంబర్ 29, (ప్రభాతవార్త):*

పట్టణ కేంద్రంలో పద్మశాలి చేయూత సభ్యులు శ్రీరాములు రామలింగం గురువారం రోజున కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతకింది మురళి, వంగరి శివకుమార్, చిక్క శ్రవణ్‌కుమార్, డాక్టర్ చింతకింది వెంకటేశ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



*ఆలేరుటౌన్, డిసెంబర్ 29, (ప్రభాతవార్త):*

పట్టణ కేంద్రంలో 9వ వార్డుకు చెందిన వస్పరి లింగమ్మకు మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ మోర్చాలా సునీత రమణరెడ్డి అధ్యక్షతన గురువారం రోజున 60000వేల రూపాయలు సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, జూకంటి శంకర్, జూకంటి ఉప్పలయ్య, ముద్దికొండ శ్రీకాంత్, వస్పరి రవి, భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన నరసింహారెడ్డి



*పెన్‌పహాడ్, డిసెంబర్ 29, (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని అనంతారం గ్రామ బీఆర్ఎస్ యువజన నాయకులు గార్లపాటి సైదిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారన్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌లకు శిక్షణ




*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):*

అశ్వారావుపేట ప్రాజెక్టు పరిధిలోని వినాయకపురం, జమ్మిగూడెం సెక్టార్‌ల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్‌లకు ఇంక్రిమెంటల్ లెర్నింగ్ అప్రోచ్ మాడ్యూల్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ సెక్టార్ మీటింగ్, అవగాహన సదస్సులో పాల్గొన్న సిడిపిఓ రోజారాణి మాట్లాడుతూ బలహీన నవజాత శిశువును గుర్తించే విధానం, లోప పోషణ పిల్లలకు చికిత్స, అదనపు ఆహారం అందించే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్‌లు వరలక్ష్మి, స్వరాజ్యం, పోషణ అభియాన్ సూజాత, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సత్కరించిన గారపాటి



*దమ్మపేట, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):*

ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని మందలపల్లి ఉప సర్పంచ్, దిశ కమిటి సభ్యులు గారపాటి సూర్యనారాయణ-అనురాధ దేవి దంపతులు గురువారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఇటీవల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన నేపథ్యంలో అధ్యక్షులు కందుకూరి నాగార్జునతో పాటు దస్తగిరి, మల్లేశ్వరరావు, గంగాధర శ్రీనివాసరావు తదితరులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

## అనంతారం సర్పంచ్‌గా నాగేంద్ర

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా దాసరి నాగేంద్ర నూతన పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతారం పంచాయతీ సర్పంచ్ పాయం చిన్న కామయ్య అనారోగ్య సమస్యలతో స్వచ్ఛందంగా సర్పంచ్ పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఉన్నతాధికారులు రాజీనామాను ఆమోదించారు. ఈ క్రమంలో ఉప సర్పంచ్‌గా ఉన దాసరి నాగేంద్రను సర్పంచ్‌గా నియామకం చేయగా ఆయన నూతన బాధ్యతలు చేపట్టారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

*మద్దిరాల, డిసెంబర్ 29, (ప్రభాతవార్త):*

మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువలో కాళేశ్వరం నీటికు పూజలు చేసి మండల పార్టీ కార్యాలయంలో మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి రైతులకు రైతుబంధు కాళేశ్వరం నీళ్ల ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మన ప్రియతమ నాయకుడు తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌కి మద్దిరాల మండల రైతుల పక్షాన దన్యవాదాలు తెలియజేసిన సూర్యాపేట జిల్లా రైతుబంధు సమన్వసమితి కోఆర్డినేటర్ రజాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నా సురాంబా వీరన్నగౌడన, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, ర్ దుగ్గాల రవీందర్‌రావు, కొండూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉప్పలయ్య, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.




## మండలంలో నామా విస్తృత పర్యటన



*అన్నపురెడ్డిపల్లి, డిశంబరు 29, (ప్రభాతవార్త*

ఖమ్మం పార్లమెంటు సభ్యులు, బిఆర్‌యస్ లోక్ సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు గురువారంమండలంలో పర్యటించారు. మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించటంతో పాటు పలుశుభకార్యాలకు హాజరయ్యారు. పలువురు లబ్ధిదారులకు సి.యం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈయనవెంట స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## పిఆర్‌టియు నూతన కమిటీ ఎన్నిక



*దమ్మపేట, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):*

పిఆర్‌టియు దమ్మపేట మండల నూతన కమిటీ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. మండలంలోని రెడ్యాలపాడులో జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు జుజ్జూరు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ నియామకం జరిగింది. మండల అధ్యక్షులుగా పిఎస్ఎస్‌వి ప్రసాద్, కార్యదర్శిగా బన్సీలాల్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన సభ్యులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భగా వెంకటేశ్వరావు మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్‌లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేసే సిఆర్‌టిలకు ప్రతీనెల జీతాలు ఇవ్వాలని, ఉపాధ్యాయులకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఎల్ఎన్ మేళాలలో పాల్గొనే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రమణాచార్యులు, ఎం హరినాద్, రాందాస్, శ్రీనవాసరావు పాల్గొన్నారు.

## బృహత్ పల్లె ప్రకృతి వనం పనులు ప్రారంభం



*దమ్మపేట, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):*

మందలపల్లి గ్రామ పంచాయతీలో గురువారం బృహత్ పల్లె ప్రకృతి వనం పనులను ప్రారంభించారు. పల్లె ప్రకృతి వనం నిర్మించడానికి ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ కృష్ణలు ప్రత్యేక చొరవ తీసుకున్న నేపథ్యం లో ఇటీవల ఫారెస్ట్ అధికారులు ఐదు ఎకరాల స్థలం కేటాయించారు. కాగా ఈరోజు స్థలాన్ని శుభ్రం చేసి లాంచనంగా పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడివి దుర్గ, ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణ, ఇజిఎస్ టిఎ నాగమణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

### -పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 29**

తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలో విస్రృతంగా ప్రచారం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రస్తుత తెరాస ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలుచేస్తుందన్నారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలే కాక కల్యాణలక్ష్మీ, ఆసరా పించన్లు, దళితబంధు వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ దేశానికే



ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పార్టీ కార్యకర్తలు పాటుపడాలన్నారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పార్టీ గ్రామ కమిటిలు చురుకుగా పనిచేయాలని తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు సంబందించి జరిగే ప్రతి కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా



సంబంధిత గ్రామ కమిటిల అధ్యక్షులు బాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోటకూరి పిచ్చయ్య, తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, రావూరి శ్రీనివాసరావు, దారావత్ మంగీలాల్, బత్తుల శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు, అడ్డగోడ అయిలయ య్య, వాంకుడోతు నరేష్, ఎండి హనీఫ్, నాగే ంద్రబాబు, కరణ్‌సింగ్ పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

**కారేపల్లి, ప్రబాతవార్త, డిసెంబర్ 29**

రైతుల ప్రయోజనాలను ఆశించి యాసంగి సీజన్‌లో వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతుల ఖాతాల్లో పైకం జమచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకంగా ఉన్నారని మండల బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న అన్నారు. మండల పరిదిలోని బీకాతండాలో గురువారం మిర్చి తోట వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్దికంగా బలపడే క్రమంలో ప్రభుత్వం ప్రతి ఎకరాకు పది వేల రూపాయల చొప్పున చేస్తున్న ఆర్దిక సహాయం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు రైతుల గురించి పట్టించుకోలేదని నేటి ప్రబుత్వం దాన్యం కొనుగోలు చేయడంతో పాటు సబ్సిడిపై విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందజేస్తుందన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయన్నారు యాసంగి సీజన్‌లో గత రెండు రోజులుగా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో పైకం జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, కరణ్‌సింగ్, రైతులు పాల్గొన్నారు.



# హరిత మండలంగా కామేపల్లిని నిలపటమే లక్ష్యం

### పచ్చని మొక్కలతో ఉచితంగా ప్రజలకు ప్రాణవాయు ఆక్సిజన్

**కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

హరిత మండలంగా కామేపల్లి మండలాన్ని నిలపటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవిఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం కామేపల్లి మండల పరిధిలోని పంచాయితీల్లో ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాల్లో, నర్సరీలలో మొక్కలకు పంచాయితీ ట్యాంకర్ల ద్వారా నీటిని అందించారు. సంరక్షణ చర్యలను చేపట్టారు. మొక్కలకు నీటిని అందించిన ప్రక్రియను క్షేత్రస్థాయిలో వారు పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ....రాబోవు వేసవికాలం దృష్ట్యా మొక్కల పెంపకం, అభివృద్ధి, సంరక్షణ కొరకు



ఇప్పటి నుండి ప్రత్యేక దృష్టిని సారించాలని కోరారు. నిత్యం నీటిని అందించాలన్నారు. పచ్చని మొక్కలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాణవాయువును ఆక్సిజన్‌ను ఉచితంగా అందించాలని కోరారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించి పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. మొక్కల పెంపకం, సంరక్షణ సామాజిక బాధ్యతని అన్నారు. మానవాళి మనుగడకు మొక్కలే మూలాధారమన్నారు. ప్రభుత్వ ఆశయం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం



అందరి ధ్యేయం కావాలని కోరారు. అదే విధంగా కామేపల్లి బీపీటీ వద్ద కూడా మిషన్ భగీరథ సిబ్బంది నాటిన మొక్కలకు నీళ్ళు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా పెంచి ఆదర్శంగా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, మిషన్ భగీరథ, సిబ్బంది రమేష్, నేరేళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో కదం తొక్కిన సీపీఎం శ్రేణులు

**కామేపల్లి, ప్రభాతవార్త:**

కామేపల్లిలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు గురువారం కదం తొక్కారు. రెడ్ షర్ట్‌లు ధరించి పార్టీ జెండాలను, బ్యానర్‌లను చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం నగరంలో ప్రతిష్టాత్మకంగా 3రోజుల పాటు నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ప్రారంభం దృష్ట్యా భారీ ర్యాలీ నిర్వహించారు. సీపీఎం జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం బాధ్యులు దుగ్గి కృష్ణ



అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామేపల్లి నుండి ఖమ్మం వెలుతున్న వాహన ర్యాలీని కృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ శ్రేణులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు, సీఐటీయు శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. తరలివెళ్ళడం పట్ల దుగ్గి కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. మహాసభలకు తరలి వెళ్ళిన



వారిలో సీఐటీయు మండల బాధ్యులు ఉప్పరి సూర్యనారాయణ, భూక్యా రమణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు బాదావత్ శ్రీను, ఉప్పతల వెంకన్న, మండల పార్టీ కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ నాయకులు, వింజం నాగభూషణం, కాటినేని కృష్ణమూర్తి, దమ్మాలపాటి ప్రసాద్ ఉన్నారు.




## షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**వైరా, డిశెంబర్29, ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 17వ వారర్డులో పల్లిపాడు గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 50మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి రూ.10వేలు విలువైన చిప్స్‌ను అన్ని క్యాంపులకు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, ఆర్ఎంపి పూర్ణకంటి దాసు పాల్గొన్నారు.

## తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు సంతాపం



**వైరా, డిశెంబర్29, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కందుకూరు సభకు హాజరైన ప్రజల్లో తొక్కిసలాటలో మరణించిన 8 మంది కుటుంబాలకు వైరా మండల, పట్టణ శాఖ మరణించిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెరుకూరి చలపతి, కిలారు సురేందర్, పరుస రామకృష్ణ, మోతుకూరి వెంకటేశ్వరరావు, పూర్ణచంద్ర రావు, రామారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు మధుసూదన్‌రావు, కూరపాటి రమేష్, గాలి మురళి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

ఈనెల 24, 25వ తేదీలలో కోయంబత్తూర్‌లో జరిగినటువంటి జాతీయ స్థాయి కరాటే పోటీలలో స్థానిక లయన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ విద్యార్థులు వివిధ భాగాలలో మెడల్స్ సాధించడం జరిగింది. గురువారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు అభినందన సభ లోఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. వివిధ భాగాలలో గెలుపొందినటువంటి మన్విత్, జన్యశ్రీ, శాలిని, సాయి, విశిష్ట, కోమలి, ప్రవీణ్‌కుమార్, బాలస్వామిలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కరాటే పోటీల న్యాయ నిర్ణీత పిచ్చియ్యను కరాటేలో ఆయన చేస్తున్న సేవలకు గాను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య, కరాటే క్లబ్ అధ్యక్షులు చిత్తులూరి ప్రసాద్, కరాటే మాస్టర్ బాలస్వామి, వెంకట్రావు, కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా సాగిన పరిషత్ సర్వసభ్య సమావేశం

## - అధికారుల పనితీరుపై

## మండిపడ్డ ఎంపిపి బీరవల్లి రఘు

*కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*






కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి బీరవల్లి రఘు అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉత్కంఠభరితంగా సాగింది. విద్యుత్ అధికారులు గత సర్వసభ్య సమావేశంలో తీర్మానించిన పనులు నేటి వరకు కూడా పూర్తి అవ్వకపోగా, కాలయాపన చేయడం జరుగుతుందని బత్తులపల్లి సర్పంచ్ శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతుండా ఎంపిపి చొరవ తీసుకుని విద్యుత్ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. కాలయాపన చేయడం వలన రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యవసాయానికి కరెంట్ ఏ టైం నుండి ఏ టైం వరకు కరెంట్ వస్తున్నది కూడా తెలియజేయ డానికి సరైనటువంటి సమాచారమిచ్చే విద్యుత్ అధికారులు లేకపోవడంతో లక్షలు ఖర్చు పెట్టి ప్రభుత్వం రైతుల కొరకు లిఫ్ట్ ఏర్పాటు చేయడంతో, రైతులకు ప్రయోజనం లేకుండా పోతుందని మొరపెట్టు కున్నారు. మండలంలోని చిన్నకోరు కొండి గ్రామపంచాయితీ పరిధిలోగల ఆరు అంగన్‌వాడీ సెంటర్లలో గర్భిణిలకు గాని, పిల్లలకు గాని ఎటువంటి పోషకాహారం అందడం లేదని చిన్నకోరుకొండి సర్పంచ్ నామా రాధమ్మ ప్రశ్నించగా, సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ నాకు ఎటువంటి సమాచారం లేదని తెలిపారు. ఎంపిపి బీరవల్లి రఘు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయితీలో అంగన్‌వాడీ సమాచారాలను గ్రామపంచాయితీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పరిశీలించి, గర్భిణీ స్త్రీలకు, పసి పిల్లలకు పోషకాహార బాధ్యత తీసుకోవాలని ఎంపిపి తెలియపరిచారు. మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల గైర్హాజరు, ఉపాధ్యాయుల స్థానంలో వాలంటీర్లను పెట్టి నడిపిస్తున్నారని సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు ఎంఈఓ దామోదరప్రసాద్‌కు తెలపగా ఈ సమాచారం నా దృష్టికి రాలేదని ఎంఇఎ తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, వైస్ ఎంపిపి బుర్రి భవాని, వివిధ గ్రామాల ఎంపిటిసిలు కొండూరి కిరణ్‌కుమార్, ఉప్పు సుబ్బారావు, మాదిరాజు లక్ష్మణరావు, బాణోత్ ఝాన్సీలతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# తారురోడ్లపై ఫుల్‌వీల్స్ ట్రాక్టర్ల హడావుడి

## - పాడవుతున్న బీటి రోడ్లు..

*కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో తారు రోడ్లపై ఫుల్‌వీల్స్ ట్రాక్టర్స్ నడపటం వలన రోడ్లన్నీ బీటలు వారి దర్శనమిస్తున్నాయి. ఒక వైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీటీ రోడ్ల నిర్మాణం కోసం గ్రామీణ ప్రాంతాలకు సైతం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే మరో వైపు ఫుల్ వీల్స్ ట్రాక్టర్లు రోడ్డుపై నడపటం వలన ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయి ప్రజాధనం దుర్వినియోగం అవుతుందనే విమర్శలు వస్తున్నాయి. మండల పరిధిలోని రఘునాథబంజర్, ముచ్చారం, పాయ్‌పూర్, ఎర్రబోయినపల్లి, చెన్నూరు, రావికంపాడు, పెద్దారం, ఎర్రబోయినపల్లి, చంద్రుపట్ల, ముగ్గు వెంకటాపురం, మర్లపాడు, చిన్నకోరుకొండి, బత్తులపల్లి, పుల్లయ్య బంజర్‌తో పాటు పలు గ్రామాల్లోని బీటీ రోడ్లు ఇలా ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడపటం వలన బీటలు వారి దర్శనమిస్తున్నాయి. రెవెన్యూ, రోడ్లు భవనాలు, పోలీస్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వలన కొంత మంది ఇలా ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు బీటీ రోడ్లపై నడిపి ధ్వంసం చేస్తున్నారు. కొన్ని చోట్ల పగలు పొలాల్లో దమ్ము చేస్తూ, రాత్రి వేళ సమయాల్లో అధికారుల కన్ను గప్పి యధేచ్ఛగా బీటీ రోడ్లపై ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లను తిప్పడం వలన రోడ్లన్నీ పాడైపోయి ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నట్లు సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ శాఖల అధికారులు నిఘా పెట్టాలని, అలాగే మండలంలోని ట్రాక్టర్ యజమానులకు, డ్రైవర్లకు అవగాహన కల్పించాలని అలాగే ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడిపి, ధ్వంసం చేస్తున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్పల ఇరుముడి

*కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



కల్లూరు మండలం పాయ్‌పూర్ గ్రామంలో గురువారం అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 41 రోజులు కఠిన దీక్షలు చేసి, స్వామియే శరణం అయ్యప్ప అంటు భక్తి శ్రద్ధలతో అర్చకులు నుదురిపాటి ప్రసాద్ శర్మచే ఇరుముడి కట్టుకుని ఆరుగురు అయ్యప్పస్వాములు శబరిమలైకు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌ను అయ్యప్పలు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగదీష్‌బాబు, వరికొల్లి నరేష్, సీనియర్ నాయకులు, కోటయ్య, వైస్ సర్పంచ్ శ్రీనివాసరావు, సుబ్బారావు, సాయి, విష్ణు, నరేష్, అశోక్, నర్సింహారావు, హరీష్, వేణు, రామకృష్ణ, నరేంద్ర, కృష్ణారావు,

# ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన ఎంపిపి

*కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బీరవల్లి రఘు అధ్యక్షతన గురువారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రగతిపథంలో పయనించాలని ఆక్షాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## పాండు కుంటుబాన్ని పరామర్శించిన హుస్సేన్ నాయక్

కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త: కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ పాండు కుటుంబాన్ని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ పరామర్శించారు. వారిమాతృమూర్తి మరణించడంతో కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. తొలుత సాలికి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.




## వీఆర్ఎ మృతి



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 29*

తల్లాడకు చెందిన గ్రామసేవకులు షేక్ బడే మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం మృతి చెందారు. దాదాపురెవినూ య శాఖలో గత 40 సంవత్సరాల నుండి గ్రామ సహాయకుడిగా పనిచేస్తున్నారు ఈ సందర్భంగా మృతదేహాన్ని తాహశీల్దార్ శ్రీలత, డిటి వనజ, గిర్దావర్లు రాధిక శ్రీనివాసాచారి, ఎఎస్ఓ తిరుపతిరావు, సీనియర్ అసిస్టెంటు సుజాత, విఆర్ఎల సంఘ నాయకులు షేక్ మీర్జాజాని, పఠాన్ అంజాద్, తెనాలి వెంకటేశ్వర్లు, కోట శ్రీను, మొయిద్దీన్, గంధం నరసింహారావు, షేక్ దాదాసాహెబ్‌లు కుటుంబసభ్యులైన పెంటు బార్యను పరామర్శించారు.

## రింగ్‌రోడ్‌లో బోల్తా పడిన ట్రాక్టర్



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 29*

బిల్లుపాడు నుండి ధాన్యం మిల్లుకు తరలిస్తుండగా రింగ్‌రోడ్ వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. నిత్యం రద్దీగా ఉండే రింగ్‌రోడ్‌లో ట్రాక్టర్ బోల్లా పడిన సమయంలో జనం లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. దీంత మరో వాహనంలోకి దాన్యాన్ని తరలించారు.

## అశ్రునయనాలతో మార్కెలిన్ అంత్యక్రియలు

### -వందలాది మంది తరలివచ్చి నివాళులు



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 29*

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇంటర్ విద్యార్ది సంగసాని మార్కలిన్ అంత్యక్రియలు గురువారం రాత్రి అశ్రునయనాలతో నిర్వహించారు. నారాయణపురంకు చెందిన మార్కలిన్ ఖమ్మం తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందగా మృతదేహాన్ని మదిర ప్రభుత్వాసుపత్రిలో శవపరీక్ష నిర్వహించిన అనంతరం నారాయణపురంకు తరలించారు. ముందుగా మార్కెలిన్ క్రీస్తుజ్యోతి కళాశాలలో ఇంటర్ చదువుతుండగా కళాశాల కరస్పాండెంట్ ఆద్వర్యంలో సహచర విద్యార్ధులు చిత్రపటంతోపాటు కోవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు నిన్నటి వరకు తమతో ఉన్న మార్కలిన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనతో కన్నీటి పర్యంతం అయ్యారు. కళాశాలలో చురుకుగా ఉండే మార్కలిన్ తమను విడిచి కానరాని లోకాలకు వెళ్లడంతో రోదించిన తీరు పలువుర్ని కలచివేసింది. ఈ సందర్భంగా నారాయణపురంకు చెందిన వందలాది మంది మార్కలిన్ మృతదేహాన్ని సందర్శించటం కోసం తరలిరాగా నారాయణపురంల విషాదం నెలకొంది. ఈ సందర్భంగా మార్కలిన్ తల్లిదండ్రులు హరి, నిర్మలను ఓదార్చారు.

## సుబ్బారావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

*నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

ప్రజా కళాకారుడు సుబ్బారావు ఆశయాల సాధన కోసం కళాకారులు కృషి చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంధా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు సిపిఐఎంఎల్ ప్రజాపంధా ఆధ్వర్యంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రజాకళాకారుడు, రచయిత స్వర్గీయ కే.సుబ్బారావు సంతాపసభ జరిగింది. ఈ సంతాపసభలో సుబ్బారావుకు పలువురు సిపిఐఎంఎల్ ప్రజాపంధా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా



కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, నాయకులు గూడెల్లి రాంబాబు, కుమారి, లక్ష్మి, సత్తి, కవిత, సుజాత, శ్రీను, సంగయ్య పాల్గొన్నారు.

## పాడి గేదేలను శ్రద్దగా పెంచాలి



*మేళ్ళచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త*

స్థానిక పశువైద్యశాల ఆవరణలో గురువారం మై హోం సిమెంట్ ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ముగింపు సభలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి మాట్లాడుతూ రైతులంతా శ్రద్ధగా పాడి గేదెలను పెంచాలని, పాల ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. సుమారు 9వేల గొర్రెలకు, 3వేల ఆవులకు, గేదెలకు, దూడలకు ఉచిత వైద్యం , ఉచిత మందులు అందించారు. ఈ కార ్యక్రమంలో మైహోం ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ డా.నాగేశ్వరరావు, పశువైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసరావు, డా.ఉషారాణితోపాటు పెద్ద సంఖ్యలో రైతులు, గొర్రెల, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ చైర్స్ అందించిన డా.కరుణాకర్



*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 20 స్టడీ చైర్స్‌ను రాఫా మల్టీసూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు కరుణాకర్,డాక్టర్ హెప్సినా దంపతులు రూ.12వేలు వెచ్చించి స్టడీ చైర్స్ అందించగా జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థితికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ వరాల కిరణ్మయి, వైస్ చైర్మన్ కొంగ బుచ్చిబాబు, ప్రధానోపాధ్యాయులు బట్టు మదు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్‌కుమార్, యాదగిరి, కోటిరెడ్డి, కిష్టయ్య, సబియా, రాపోలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొగులూరు శ్రీనుకు ఓయు డాక్టరేట్

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మొగులూరు శ్రీను ఉస్మానియా యూనివర్సిటీలో చరిత్ర విభాగంలో డాక్టరేట్‌సాధించాడు. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 'ఏ బయోగ్రాఫికల్ స్టడి ఆఫ్ కొండా లక్ష్మణ్ బాపూజీ' అనే అంశంపై విస్తృతమైన పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధనా గ్రంధాన్ని పరిశీలించిన ఓయు ఎగ్జామినేషన్ అధికారులు ఆయనకు చరిత్రలో పిహెచ్‌డి పట్టా ప్రదానం చేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలోని నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మొగులూరి సోమయ్య వెంకమ్మల కుమారుడు శ్రీను తన బాల్యంలోనే తండ్రిని కోల్పోయాడు. నిరక్షరాస్యులైన తల్లి వెంకమ్మకూలీ పనులు చేస్తూ శ్రీనును ఉన్నత విద్యను చదివించింది. అవార్డ్ ప్రదానోత్సవం సందర్భంగా శ్రీను మాట్లాడుతూ అవార్డ్ పొందేనాటికి తల్లి లేనప్పటికి స్వర్గస్థురాలైన ఆమె బలమైన సంకల్పమే పిహెచ్‌డి డిగ్రీ పొందడానికి దోహదపడిందని తెలిపారు. అదేవిధంగా పరిశోధనకు సహకరించిన పిజి కాలేజి ప్రిన్సిపాల్ అర్జున్‌రావు కుతాడి, హెడ్ ఆఫ్‌ది హిస్టరీ డిపార్ట్‌మెంట్ ప్రొ.జి.అంజయ్య, ప్రొఫెసర్ లావణ్య, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ పి.ఇందిర,యూనివర్సిటీ నాయకులు డాక్టర్ జక్కుల కోటేశ్వరరావుయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరి సాగులో బాటలు తీయడం వలన ప్రయోజనాలు



*పెన్‌పహాడ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

వరిపంట సాగులో బాటలు తీయడం వలన ఉన్న ప్రయోజనాల కార్యక్రమంలో భాగంగా గ్రామీణ వ్యవసాయ పనుల అనుభవ సికింద్రాబాద్ లయోలా కళాశాలకు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ ఫోర్త్ ఇయర్ విద్యార్థులు, శ్రీ అరబిందో గ్రామ అభివృద్ధి సంస్థ కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి సమక్షంలో మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో వరి పొలాలలో కాలిబాటలు తీయడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తు నాట్లు వేసిన పొలాలలో పది రోజులలో ప్రతి 2 మీటర్లుకు 20 సెంటీమీటర్ల చొప్పున కాలిబాటలను తీయాలని వాటి ద్వారా గాలి ప్రసరణ బాగా జరిగి ఎక్కువ పిలకలు పెరగడం కాకుండా చీడపీడలు సోకే అవకాశం కూడా తక్కువ అని రైతులకు తెలిపారు. అదేవిధంగా కాలిబాటల వల్ల ఎరువులు వేడటం, పిచికారి చేయడం సులభం అవుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో లయోలా కళాశాల విద్యార్థులు మణిదీప్ సూర్య వంశీ, బ్రుట్ జో, పి. అరుణ్, కార్తీక్, ఎస్ఎం షాకీర్, శుభం జోషి, ఫర్దిన్‌ఖాన్, ఎన్. బిపిన్ రాజ్, రైతులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



*మద్దిరాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

మిర్చిలో తామర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మద్దిరాల వ్యవసాయ శాఖ అధికారి వికాస్ పాటిల్ అన్నారు. మండల పరిధిలోని ముకుందాపురంలో మిరప తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుండి తామర పురుగు బెడద ఉధృతంగా ఉందని రైతులు దానిని అధిగమించటానికి అక్రితామిపీరైడ్ 1గ్రామ/10 లీటర్ల మిల్లీ లీటరుకు ఒక లీటరు నీరు లేదా ఇమామితోట్ జెంబిన్ 4గ్రామ/ 10 లీటర్ల నీటిలో కిలిపి పిచికారి చేయాలని అన్నారు. నలిపురుగు నియంత్రణకు బప్రోపిజిన్ 8మిల్లీ లీటర్లు/ 10 లీటర్ల నీరు లేదా క్వినాల్ పాస్ 1.5మిల్లీ లీటరు/1 లీటరు వెట్టబుల్ సల్ఫర్, 3గ్రా/ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆఫ్రిన్, రైతు కో ఆర్డినేటర్ ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా భక్తుల పాదయాత్ర

*మేళ్ళచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ఎర్రవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీదూళ్లగుట్ట స్వయంభు వైకుంఠ బాల ఉగ్రనర్సింహస్వామి దేవాలయం వరకు గురువారం సుమారు 1000 మంది భక్తులు దైవనామస్మరణతో, భజన కోలాటములతో పాదయాత్ర కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించి నరసింహస్వామి వారిని దర్శించు కున్నారు. పాదయాత్ర భక్తులందరికీ దాతలు శాగంరెడ్డి గోవిందరెడ్డి, కొట్టె సైదేశ్వరరావు, సారెడ్డి రామలింగారెడ్డి, కొర్లపాటి లక్ష్మయ్య, కొర్లపాటి జానయ్య, బుస్సా చెన్నారావు, గొర్రె శ్రీకాంత్‌లు అన్నప్రసాదం, భోజన కార్యక్రమం ఏరాట్లు చేశారు. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, ఇనపకుతికల నర్సింహ మూర్తిశర్మ, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, సిద్దం వెంకటరత్నం, నలజాల జగన్నాధంతోపాటు భక్తులు పాల్గొన్నారు.




## పాలేరులో షర్మిల గెలుపును ఆపలేరు



*తిరుమలాయపాలెం,డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

తెలంగాణలో రాజన్న రాజ్యం షర్మిలమ్మతో సాధ్యమని వైఎస్ఆర్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి గురువారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పిట్టా రాంరెడ్డి మాట్లాడుతూ.... షర్మిలమ్మ రాకతో భూమి పూజతో పాలేరు నియోజకవర్గంలో అలజడి మొదలైందని అధికార పార్టీతో పాటు ఇతర పార్టీల నుండి పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున వైఎస్ఆర్ టీపీలో చేరేందుకు సిద్దంగా ఉన్నారని సంచలన వాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో అధికార పార్టీకి వైఎస్ఆర్ టీపీయే ప్రత్యామ్నాయమని ఇతర పార్టీలు ఉనికి లేదన్నారు. ఆత్మాభిమానాన్ని చంపుకుని ఇతర పార్టీలో బలవంతంగా ఉండవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పాలేరు నియోజకవర్గంలో షర్మిలమ్మ పాదయాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను దగ్గరుండి చూశారని, వారి కోరిక మేరకు ఇక్కడి నుంచే పోటీ చేస్తుందని తెలిపారు. ప్రజా సమ్స్యలపై పలు దర్నా, దీక్షలు చేస్తూ అలుపెరగని పోరాటం చేస్తున్న షర్మిలమ్మకి వస్తున్న ఆదరణను చూసి సీఎం కేసీఆర్ నిరంకుశ ధోరణితో అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ గుండాలు షర్మిలమ్మ బస్సు, కాన్వాయిలోని వాహనాలను దగ్ధం చేసిన పోలీసులు అదికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు లక్కినేని సుధీర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీరెల్లి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు వాలూరి సత్యనారాయణ, అన్నబత్తుల కృష్ణ, దూదిమెట్ల వెంకటేష్, సీతారాం నాయక్, బాలాజీ, జనార్దన్‌రెడ్డి, పట్టాబి, లక్‌పతి, సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ సరస్వతి, రవీందర్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భక్తరామదాసు మందిరంను సందర్శించిన సినీనటి అన్నపూర్ణ



*నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరంను గురువారం సీనియర్ సినీనటి అన్నపూర్ణ సందర్శించారు. ధ్యాన మందిరంలోని శ్రీసీతారామ, లక్ష్మణ, భక్తరామదాసు విగ్రహాల వద్ద ఆమె పూజలు చేసారు. భక్తరామదాసు ధ్యాన మందిరం ప్రాధాన్యతను గురించి సినీనటి అన్నపూర్ణ ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రి రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సినీనటి అన్నపూర్ణ మాట్లాడుతూ భక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నాని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రతినిధులు వాసం లక్ష్మయ్య, నంచర్ల దేవివరప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బలరామవతారం



### -నిజరూప(శ్రీరామ) అవతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురువారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్స వాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా ఏడవ అవతారమైన నిజరూప (శ్రీరామ)వతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు,అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ శ్రీరామవతారంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. శ్రీరామవతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. కాగా శుక్రవారం శ్రీస్వామి వారు బలరామావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-బలరామావతారం విశిష్టత**

వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్స వాల సందర్భంగా నేడు శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు బలరామావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో అవతరించి "కృషితో నాస్తి దుర్భిక్షం" అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణుడికి అన్నగా నిలిచి, ఆయన ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీబలరామావతారం. సంకర్షణునిగా పిలువబడే బలరాముడు ప్రలంబాసురుడనే రాక్షసుడిని సహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారిని మాందిగుళికా గ్రహాల బాధలు తొలగిపోతాయని పురాణాలలో ఉంది.

# రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐటిడిఏ పీవోలు

### -గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరణ

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని ఐటిడిఏలా పరిధిలోని మారుమూల దట్టమైన ఆదివాసీ గ్రామాలలో నివసిస్తున్న కొండరెడ్లు, చెంచులు, కొలం ఆదివాసీ తెగ గిరిజన కుటుంబాలకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక నిధులతో వారి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుని, వారిని అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్ళడానికి ప్రత్యేకంగా అదికారులు కృషి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, కమిషనర్ క్రిష్టియనా జడ్‌ఛాంగ్తూ అన్నారు. గురువారం హైద్రాబాద్‌లోని బొల్లారంలో శీతాకాలం విడిదికి వచ్చిన రాష్ట్రపత్రి ముర్మును, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతిరాథోడ్‌తో మూడు ఐటిడిఏల ప్రాజెక్టు అధికారులు, స్పెషల్ సెక్రటరి, అడిషనల్ డైరెక్టర్, మూడు ఐటిడిఏల పీవోలు



మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మారుమూల ప్రాంత ఆదివాసీ గ్రామాల్లో నివసిస్తున్న భద్రాచలం ఐటిడిఏ తరుపున కొండరెడ్లు, ఉట్నూరు తరుపున కొలం గిరిజనులు, మననూరు తరుపున చెంచులు, అధికారులతో రాష్ట్రపతిని కలిసి గిరిజనులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న ఈ గిరిజనుల కుటుంబాలకు వారి జీవనోపాధికి గ్రామాలలో జీసీసీ ద్వారా డీఆర్‌డీపీలు అంగన్‌వాడీ సెంటర్లు ట్రైకార్ ద్వారా రుణాలు, గ్రామాలకు రోడ్డు సౌకర్యం, స్వచ్ఛమైన మంచినీరు, ఆర్‌వో ప్లాంట్‌లు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు గిరిపోషణ వైద్యసౌకర్యం అందించడం, పాఠశాలల్లో ఫర్నిచర్‌తో పాటు పాఠశాలలో చదివే పిల్లలకు యూనిఫాం, ఆట వస్తువులు, నిరుద్యోగులైన యువకులకు హ్యాండ్ క్రాఫ్ట్ రుణాలు, గ్రామాల్లో ఇండ్లు, ట్రాక్టర్లు కార్లు, ఇతర ఆర్టికల్స్‌తో పాటు గిరిజన యువకులకు, మహిళలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వారి అభిరుచిని బట్టి షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి వారి జీవనోపాధికి అన్ని సమకూర్చుడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాష్ట్రపతి, గవర్నర్ మారుమూల ప్రాంత గిరిజనుల కోసం గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఈ గిరిజనుల అభివృద్ధికి తప్పనిసరిగా మా వంతు సహకారం అందిస్తామని తెలిపి వారిని కలవడానికి వచ్చిన గిరిజనులతో మాట మంచి మాట్లాడి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకుని అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరి శ్రీధర్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు, ఉట్నూరు పీవో వరుణ్‌రెడ్డి, ఏటూరునగారం పీవో అంకిత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఎస్.వో సురేష్‌బాబు, ఆదివాసీ ప్రజలకు తదితరులు పాల్గొన్నారు.

# 'లక్ష్మీదేవిపల్లి పీఎస్'కు ఫస్ట్‌ర్యాంక్

### - ఉత్తమ పోలీస్ స్టేషన్ జాబితాలో మనమే నంబర్‌వన్
### - డీజీపీ చేతుల మీదుగా అవార్డును అందుకున్న ఎస్సై ప్రవీణ్

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:






తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు అందిస్తున్న సేవలు, లాఅండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేయడంలో ఇలా అన్ని విధాలుగా అన్నింటా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ బెస్ట్‌గా నిలిచింది. ఫస్ట్‌ర్యాంక్ సాధించింది... రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో టాప్‌గా ఉంది. ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా ప్రవీణ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మార్చేశారు. స్టేషన్ పరిధిలో క్రైం రేట్‌ను తగ్గించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఆయన ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కేటగిరి -2 (151 టూ 250 ఎఫ్ఐఆర్‌ల కేటగిరి)లో రాష్ట్రంలో ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి ఈ నెల 27న జరిగిన జూమ్ మీటింగ్‌లో ప్రకటించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్, సిబ్బందిని అభినందించారు. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల దర్యాప్తు, ఖచ్చితమైన విశ్లేషణ, నేరాల నివారణ, సమర్ధవంతమైన విచారణ, ప్రొయాక్టివ్ పోలీసింగ్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మొదలైన రక్షణ క్రియాత్మక రంగాల్లో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా పలు ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని పలు కేటగిరిల్లో పోలీస్ స్టేషన్లను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో మన లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో ఉండటం జిల్లాకు గర్వకారణమంటూ పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం, తనకు డీజీపీ అవార్డును అందించడం చాలా సంతోషంగా ఉందని ఎస్సై ప్రవీణ్ చెప్పారు.

# ఘనంగా పువ్వాడ వసంతలక్ష్మి జన్మదిన వేడకలు

ఖమ్మం ప్రభాతవార్త :




నగరంలో 52వ డివిజన్‌లో గల అంబేద్కర్ గురుకుల కాలేజీ నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి జన్మదిన వేడకలను స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీ విద్య నాగరాజు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని కేక్ కట్ చేశారు. విద్యార్థులు ఎంతో కాలంగా జిరాక్స్ మిషన్ గురించి ఇబ్బంది పడుతుండటంతో కార్పొరేటర్ శ్రీ విద్య, జెన్యూన్ కోఫీస్ సంస్థ రాజేష్ సహకారంతో వారికి జిరాక్స్ మిషన్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపమేయర్ ఫాతిమ ముక్తార్,చిరుమామిళ్ళ లక్ష్మి,నాగేశ్వర్‌రావు, గజ్జెల లక్ష్మి, దోరేపల్లి శ్వేత, సరిపూడి రమాదేవి, పాలేపు విజయ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్‌మీడియా ద్వారా ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

### - పినపాక నియోజకవర్గ బీఆర్‌ఎస్‌పార్టీ సోషల్‌మీడియా విస్తృతస్థాయి సమావేశంలో ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29:




ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను సోషల్‌మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం వాసవీనగర్‌లోని గిరిజనభవన్ నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గ బీఆర్‌ఎస్‌పార్టీ సోషల్‌మీడియా విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్‌పార్టీ సోషల్‌మీడియా వారియర్స్ పార్టీని మరింత అభివృద్ధి చేయడానికి సైనికుల్లా కష్టపడి పనిచేయాలని, కష్టపడేవారికి సముచితస్థానం ఉంటుందన్నారు. పార్టీ ఎల్లవేళలా సోషల్‌మీడియా వారియర్స్‌కు అండగా ఉంటుందన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వేదికగా ప్రజలను మరింత చైతన్యపరచాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించాలన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంలో బీఆర్‌ఎస్ పార్టీ సోషల్‌మీడియా తీవ్రంగా కృషిచేయాలన్నారు. అనంతరం ప్రభుత్వవిప్ రేగాను భారీ గజమాలతో సోషల్‌మీడియా వారియర్స్ ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సోషల్‌మీడియా పినపాక నియోజకవర్గ అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి, కాట్రగడ్డ సురేంద్రపటేల్, శ్యామల సతీష్, మల్లబోయిన ప్రశాంత్‌యాదవ్, గంగపురి చంద్రశేఖర్, చిట్టిమల్ల ప్రవీణ్, కంచర్ల సందీప్, ఎండీ ఆదాం, నజీర్‌సోను, మోదుగ వంశీ, పాపాల వీరబాబు, సందీప్‌యాదవ్, నాగరాజు, శివశంకర్, రాజు, రామకృష్ణ, పద్మారావు, శ్రీకాంత్, రవి, చిరంజీవి, రాము, శ్రీను, మహేష్, రఘు, రామకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.